# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

ఆదివారం
హైదరాబాద్
09.03.2025

సంపుటి : 15 సంచిక: 180
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు షాక్..!

భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ కి గాయమైంది. శుక్రవారం ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా ఫాస్ట్ బౌలర్‌ను ఎదుర్కొంటున్న కోహ్లీ మోకాలి కింది భాగంలో బంతి బలంగా తగిలింది. దాంతో ఆయన ప్రాక్టీస్ నుంచి తప్పకోవాల్సి వచ్చింది. వెంటనే టీమ్ ఫిజియో బృందం కోహ్లీకి గాయమైన చోట నొప్పిని తగ్గించే స్ప్రే కొట్టి, బ్యాండేజీ వేశారు. గాయం కొంచెం బాధిస్తున్నప్పటికీ కోహ్లీ ప్రాక్టీస్ సెషన్ ముగిసేవరకు పరిశీలిస్తూ గ్రౌండ్‌లోనే ఉన్నాడు. గాయం పెద్దగా నొప్పేం లేదని తన టీమ్‌మేట్స్‌కు, టీమ్ సపోర్టింగ్ స్టాఫ్‌కు కోహ్లీ చెప్పడం కనిపించింది. ఆ తర్వాత భారత్ కోచింగ్ సిబ్బంది కోహ్లీ గాయంపై క్లారిటీ ఇచ్చారు.

## వర్గీకరణ జరిగే వరకు పరీక్షలు ఆపండి

- గ్రూప్స్ ఫలితాలు కూడా వెల్లడించొద్దు
- ఎస్సీలకు మరోసారి అన్యాయం చేయొద్దు
- సీఎం రేవంత్ కు మందకృష్ణ మాదిగ



**చట్టం , హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు అన్ని రకాల ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పి మరోవైపు గ్రూప్స్ ఫలితాల వెల్లడి తేదీలను ప్రకటించడం సరైంది కాదన్నారు. దీంతో ఎస్సీల కు మరోసారి అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## పంటలు ఎండుతున్నయ్ తపాస్ పల్లి నీళ్లు ఇవ్వండి



**చట్టం , చేర్యాల:** తపాస్ పల్లి రిజర్వాయర్లలోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీమంత్రి నిమ్మ రాజారెడ్డి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ఎండిన వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. పంట పొలాలకు నీరు లేక ఎండుతున్నాయని, నీళ్లందక రైతులు గోస పడుతున్నా లీడర్లు పట్టించుకోరా అని ప్రశ్నించారు. రాజకీయాలు పక్కనబెట్టి, రైతులకు నీళ్లు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పంటలు ఎండి కన్నీరు పెట్టుకున్న రైతులను నిఖిల్ రెడ్డి ఓదార్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఆడబిడ్డల ఆశీర్వాదంతో చంద్రగ్రహణం పోయింది

- మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్త
- మహిళా శక్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్
- 150 ఆర్టీసీ అద్దె బస్సులను పచ్చ జెండా ఊపి ప్రారంభించిన సీఎం
- బడి పిల్లలకు కోటి 30 లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించినట్లు వెల్లడి
- చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో రూ.550 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపన

**చట్టం , హైదరాబాద్:** ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. "ఏ మార్పు కావాలని ఆడ బిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదు. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా" అని సీఎం అన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా సంఘాల నిధుల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సులను సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సమీపంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలివిడతలో 150 ఆర్టీసీ అద్దె బస్సులకు సీఎం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ యూనివర్సిటీకి శంకుస్థాపన**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ.550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం.. శంకుస్థాపనలు చేశారు.

# ట్రిపుల్‌ఆర్ కు ట్రైపార్టీ అగ్రిమెంట్

- ఉత్తర భాగం భూసేకరణకు 50 శాతం వ్యయం కేంద్రం భరిస్తున్నది
- డిలిమిటేషన్ పై అసత్య ఆరోపణలు, అర్ధ సత్యాలు నమ్మొద్దు
- తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు
- తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ మాకు చెప్పాల్సిన అవసరం లేదు
- కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి. కిషన్ రెడ్డి



**చట్టం , హైదరాబాద్:** రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. "కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తానని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైఓవర్ కింది భాగం పూర్తి కాలేదు. హైదరాబాద్‌పుణే మార్గంలో బీహెచ్ఈఎల్ వద్ద (జాతీయ రహదారి 65) ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఈ ఫ్లైఓవర్ వద్ద సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

**రేవంత్ వ్యాఖ్యలు అసంబద్ధం..**

తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలి" అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ వంటి ప్రమాదం ఎక్కడా జరగలేదు

- సొరంగం14 కిలోమీటర్ల మేర ఉంది
- చివరి50 మీటర్లలో సహాయక చర్యలకు ఇబ్బందులు
- రోబోలతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నాం
- కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**చట్టం , హైదరాబాద్:** ఇప్పటి వరకు జరిగిన సొరంగ ప్రమాదాల్లో ఎస్ఎల్‌బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందని, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. అక్కడ సహాయక చర్యలు చేపడితే రెస్క్యూ ఆపరేషన్ చేసేవారికి కూడా ప్రమాదమే నని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదస్థలం వద్ద సహాయక చర్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి 50 మీటర్లలో రోబోల సహాయంతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నామని తెలిపారు. కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



## సునీల్ బన్సల్‌ను కలిసిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**చట్టం , హైదరాబాద్:** కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన మల్క కొమరయ్య శనివారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి సునీల్ బన్సల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉదయం ఎయిర్ పోర్టుకు వెళ్లి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా గెలిచిన కొమరయ్యకు సునీల్ బన్సల్ అభినందనలు తెలిపారు. అనంతరం ఇంటికి చేరుకున్న ఆయన ఇటీవల వివాహం చేసుకున్న కొమరయ్య కుమారుడు యశస్వి, ప్రకృతి నూతన దంపతులను ఆశీర్వదించారు.

## కేంద్రాన్ని వదిలిపెట్టం..



- పెండింగ్ సమస్యలపై పోరాడుతాం
- నిధులపై పార్లమెంట్ లో కొట్లాడుతాం
- రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి రావాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- అఖిలపక్ష భేటీలో 28 అంశాలపై చర్చించినట్లు వెల్లడి

**చట్టం, హైదరాబాద్ :** ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో అఖిలపక్ష ఎంపీలతో నిర్వహించిన సమావేశం ముగిసింది. కేంద్రం దగ్గర అపరిష్కృత అంశాలపై చర్చ జరిపారు. పెండింగ్ సమస్యల సాధన అజెండాగా సమావేశం సాగింది. నిధులపై పార్లమెంట్‌లో ఎలా పోరాడాలో చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాకు వివరించారు. ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు రాలేదు. దాదాపు 28 అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. విభజన సమస్యలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ ఏకం కావాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. మరోవైపు చివరి నిమిషంలో ఈ సమావేశానికి బీజేపీ ఎంపీలు గైర్హాజరు అయ్యారు. ఆహ్వానం ఆలస్యంగా అందిందని.. ఎంపీల సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం కూడా లేదు.. ముందుగా నిర్ణయించుకున్న పార్టీ కార్యక్రమాల కారణంగా హాజరు కాలేకపోతున్నాం.. భవిష్యత్‌లో ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తే కాస్త ముందుగా తెలియాజేయాలని కిషన్ రెడ్డి భట్టికి లేఖ రాశారు.

## స్త్రీలను గౌరవించే ఏకైక పార్టీ బీజేపీ

- కేంద్ర మంత్రి బండిసంజయ్
- మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని ఫైర్

**చట్టం , హైదరాబాద్:** స్త్రీలను గౌరవిస్తూ.. వారి అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రపతి, ఆర్థిక మంత్రిగా మహిళలకు తమ పార్టీ అవకాశం కల్పించిందని చెప్పారు. మహిళా శక్తి అంటే పెద్దపెద్ద ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితమవడమా అని కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. "మహిళలకు ప్రతి నెలా రూ.2,500 హామీ ఏమైంది? తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయాయి? బెల్టు షాపుల నిర్మూలన వాగ్దానం ఏమైంది? తెలంగాణ మహిళలు రాణి రుద్రమదేవి వారసులు. మధ్యపెట్టే పాలకులకు కర్రుకాల్చి వాత పెట్టడం తథ్యం" అని బండి సంజయ్ పేర్కొన్నారు.



CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చట్టం రెంజల్ :** రెంజల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యతో అవకాశాలను అందిపుచ్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలని సూచించారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంలో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళ మేధాశక్తి చాలా గొప్పది అన్నారు. మహిళలు విద్యా, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలని సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ఎదుగుతున్నారని అయినప్పటికీ కుటుంబంలో ఎవరి పాత్ర వారు పోషించినప్పుడే సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, ప్రవీణ్, మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెంజల్ లో ఉచిత వైద్య శిబిరం



**చట్టం రెంజల్ :** రెంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిజామాబాద్ ఇండస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యనిపులు డాక్టర్ తన్నీరు ప్రసాద్ రావు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మాత్రలు పంపిణీ చేశారు. కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పుల, పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గుజ్జు తరుగుదల మొదలైన వారికి కీళ్ల నొప్పులు మోకాళ్ళ నొప్పులు సంభవిస్తాయని తెలిపారు. కీళ్లనొప్పులు, మోకాళ్ళ నొప్పులు, ఉన్నవారు క్రింద కూర్చోకుండా కుర్చీ పైన కూర్చోవాల్సిందిగా, మెట్లు ఎక్క కూడదని సూచించారు. సలహాలు, సూచనలు తెలిపిన డాక్టర్ తన్నీరు ప్రసాద్ రావుకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఆర్థోపెటిక్ డాక్టర్ తన్నీరు ప్రసాద్ రావుకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫిజీషియన్ డాక్టర్ సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, మండల అధ్యక్షులు కిన్నెర మోహన్, శ్రీకాంత్, పోశెట్టి, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడల పోటీల కరపత్రం విడుదల



**చట్టం, ధర్పల్లి :** స్వాతంత్ర సమరయోధుడు షహీదే భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని ధర్పల్లి మండల కేంద్రంలో ఈ నెల 22, 23వ తేదీల్లో నిర్వహించే జిల్లాస్థాయి క్రీడల కరపత్రాలను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి వీ. బాలయ్య సిపిఎం నాయకులతో కలిసి శనివారం విడుదల చేశారు. కబడ్డీ ,వాలీబాల్, చెస్, తదితర క్రీడల పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి యువ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని అయినా సూచించారు. ఈ కార్యక్రమంలో కారల్ మార్క్, మహేష్, ఎల్లయ్య, ప్రశాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు బిజెపి, బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలి



**చట్టం ధర్పల్లి :** నిజామాబాద్ జిల్లాకు జవహర్ నవోదయ పాఠశాల మంజూరైన నేపథ్యంలో, రూరల్ నియోజకవర్గంలో నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయలేక పోవడంతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆ ప్రాంతంలో నిర్మించే ఏర్పాటు చేస్తున్నారని ఇటీవల బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ వివాదం నేపథ్యంలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి సిహెచ్. నరసయ్య ధర్పల్లి సింగల్ విండో భవనంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే కార్యక్రమాలను మానుకోవాలని హితవు పలికారు. జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాలను జిల్లాలో ఎక్కడైనా నిర్మించు కోవచ్చని, అయినప్పటికీ రూరల్ నియోజకవర్గంలో పాఠశాలను నిర్మించేందుకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రయత్నాలు ముమ్మారం చేశారని గుర్తు చేశారు. భాజపా నాయకులకు ఎలాంటి సమాచారం లేకున్నప్పటికీ విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, వారికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుండి అభివృద్ధి నిధులు తెప్పించే విధంగా అరవిందుకు సూచించాలని పేర్కొన్నారు. తమ పార్టీ ప్రజా పాలనతో అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఇకనైనా బిజెపి భరోసా నాయకులు తమ పార్టీపై బురదజల్లే కార్యక్రమాలు విమర్శలు మానుకొని అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్ ,పుప్పాల సుభాష్, సిహెచ్ శ్రీనివాస్, అమిత్, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం విజయవంతం



**చట్టం ధర్పల్లి :** ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మౌనిక తెలిపారు. ప్రతి రెండవ శనివారం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణులు శుభాంగి, చర్మ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్, ఆధ్వర్యంలో ఆరోగ్య మేల నిర్వహించారు. 154 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి జిల్లా జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, కృష్ణ, సంతోష్, వాజిద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన హస్గుల్ వాసి..



**చట్టం బాన్సువాడ :** బీర్కూరు మండల కేంద్రంలోని పడమటి హనుమాన్ ఆలయంలో హస్గుల్ నివాసి హనుమంతప్ప శనివారం రోజు హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసి అన్నదాతగా నిలిచిన హనుమంతప్ప కుటుంబానికి ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉంటాయని స్వాములు దీవించారు. ఈ కార్యక్రమం లో గురు స్వామి హనుమంతు గురు స్వామి , ప్రకాష్ స్వామి, కొర్రి కృష్ణ స్వామి, శ్రీకాంత్ స్వామి, చామకురా రాజు భవాని, శివాజీ, అనిల్, శ్రీకాంత్ భక్తులు తదితరులున్నారు.

# సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కై పోరాడుదాం

- మహిళలపై జరుగుతున్న హింసలను వ్యతిరేకిద్దాం
- ఆగబోయిన నర్సక్క, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యాక్షరాలు.



**చట్టం, కొత్తగూడ:** హైదరాబాద్ వేధికగా జరిగే మహిళా లోకానికి అవమానకరమైన అందాల పోటీలను అడ్డుకోండి అంటూ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా శనివారం నాడు కొత్తగూడ మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు తోలేం.నిర్మల అధ్యక్షతన సదస్సు నిర్వహించి అనంతరం స్థానిక ప్రభుత్వ ఇంటర్మీడియట్ బాలికల సంక్షేమ హాస్టల్లో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు కామ్రేడ్ ఆగబోయిన నర్సక్క మాట్లాడుతూ...మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవిధంగా మోసం చేస్తున్నాయో,ముఖ్యంగా మహిళలపట్ల మోడీ బీ జే పీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరిస్తూ చైతన్య పరిచే విధంగా వారం రోజులు అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం ను నిర్వహిస్తున్నామని తెలిపారు. మార్చ్ 8 2025 మహిళా దినోత్సవాన్ని అనేక సంక్షోభాల సమస్యల మధ్య జరుపుకుంటున్నామని, ఇంటా, బయటా తమ శక్తికి మించి శ్రమిస్తున్న మహిళల పట్ల అంతులేని వివక్ష కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలోనూ, కుటుంబంలోనూ నిరంతరం హింస,అణిచివేత కొనసాగుతున్నదని అన్నారు. 2014 నుండి కేంద్రంలో ఉన్న బీ జే పీ పాలనలో పితృస్వామ్య పద్ధతులకు చట్టబద్ధత ఇవ్వబడిందని దీంతో దళితులు,మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు దాడులకు గురవుతున్నారని చెప్పారు.కులాంతర, మతాంతర వివాహాలలో జంటలపై హింసాత్మక దాడులు,హత్యలు, అమానుషమైన పరువు హత్యలు సర్వసాధారణమైనవని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయినప్పటికీ మహిళలకు ఇస్తానని చెప్పిన నెలకు ఇరవై అయిదు వందల రూపాయలను,ఇందిరమ్మ ఇండ్లు తదితర హామీలను అటకెక్కిచ్చిందని విమర్శించారు. నేటితరం విద్యార్థిని లోకం సమాజంలో జరుగుతున్న దోపిడీ అసమానతలు పై సామాజిక అవగాహనను పెంపొందించుకోవాలని దానితోపాటు మహిళలపై జరుగుతున్న అనేక దాడులపై నేటి తరం మహిళలోకమంతా ఐక్యంగా ఉద్యమించాలని మత చందసవాదంతో మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నాయకురాళ్లు స్వప్న, రమ, లక్ష్మి, విద్యార్థినిలు వెంకటలక్ష్మి, సంధ్య, కవిత, రాధిక, సౌందర్య, శైలజ తో పాటుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య, శ్రీశైలం, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆర్ ఆర్ న్యూస్ విలేకరి అరెస్ట్

- అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆర్ ఆర్ న్యూస్ విలేకరి అరెస్ట్



**చట్టం న్యూస్ కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి విలేకరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధారణ ఆరోపణలు చేస్తున్న గట్టెపల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని మేట్ పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.గట్టేపల్లి రాజశేఖర్ (36) గిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన ఇతను గత కొంతకాలంగా విలేకరినని చెప్పుకుంటూ జీవిస్తున్నాడు, ఆర్ ఆర్ న్యూస్ పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. ఇతర ఆదాయలు లేకపోవడంతో, విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వాసులు చేస్తున్నాడు. వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి, తాను విలేకరినని, పోలీసులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి, వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి డబ్బులు వాసులు చేసేవాడు. గతంలో రెండు మూడుసార్లు మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవి చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడు. అయితే సర్కిల్ ఇన్స్పెక్టర్ పైరవిలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దింతో రాజశేఖర్ సీఐ పై కోపం పెంచుకొని, వారి ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో పిబ్రవరి 12,2925న రాజేశ్వరరావుపేటలో అక్రమంగా మొరం రావాణాను అడ్డుకోవడానికి వెళ్లిన ఇరిగేషన్ సబ్ డివిజన్ డీఈఈ అక్కంపల్లి అరునోదయ్ కుమార్ ను కొందరు వ్యక్తులు అడ్డుకొని, బ్లాక్ మెయిల్ చేసి రూపాయలు 1,50,000 వాసులు చేసినట్లు రాజశేఖర్ తెలుసుకున్నాడు. దింతో రాజశేఖర్ కూడా అరునోదయ్ కుమార్ ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వాసులు చేయాలని పథకం వేశాడు. మార్చి 5,2025 న ఎస్ఆర్ఎస్పీ క్యాంపులో అరునోదయ్ కుమార్ ఉండగా, రాజశేఖర్ అతన్ని బెదిరించి రూపాయలు 1,00,000 డిమాండ్ చేశాడు. లేకపోతే తన న్యూస్ లో తప్పుడు కథనాలు ప్రచురిస్తానని, చంపేస్తానని బెదిరించాడు. బయపడిన అరునోదయ్ కుమార్ తన వద్ద ఉన్న రూపాయలు 5,000 రాజశేఖర్ కు ఇచ్చి, మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పడు. ఆ తర్వాత, రాజశేఖర్ ఈ విషయాన్ని అడ్డుపెట్టుకొని సర్కిల్ ఇన్స్పెక్టర్ మేట్ పల్లి పోలీసుల ప్రతిష్టను దెబ్బతియాలని భావించి, సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేశాడు. ఆర్ ఆర్ న్యూస్ తెలంగాణ అనే వాట్సాప్ గ్రూపులో "ఓ రౌడీ షీటర్... ఇరిగేషన్ అధికారి నుండి అక్షరాల 1,50,000 తీసుకున్న రౌడీ షీటర్... స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోని సీఐ, ఆర్ ఆర్ న్యూస్ తెలంగాణకు ఆశ్రయించిన ఇరిగేషన్ అధికారి సీఐ ఎవరికీ అమ్ముడు పోయారు..?"అనే తప్పుడు కథనాన్ని ప్రచురించాడు. ఈ వార్తను చూపి అరునోదయ్ కుమార్ ను మళ్ళీ బ్లాక్ మెయిల్ చేసి మిగతా డబ్బులు డిమాండ్ చేశాడు. ఈ విషయం అరునోదయ్ కుమార్, డీఈఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రాజశేఖర్పై పి కిరణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ మేట్ పల్లి కేసు నమోదు చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి తెలిపినారు.

# లోక్ అదాలత్‌లో 370కేసులు పరిష్కారం




**చట్టం, బోథ్ :** బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో సుమారు 370 కేసులు పరిష్కరించినట్టు బోథ్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల నుండి పరిష్కారం కానీ కేసులను ఒక్క రోజులోనే రాజీ మార్గం ద్వారా పరిష్కారం చెయ్యడం కారణంగా కక్షిదారుల సమయం డబ్బు ఆధా అవుతుందని సిసి కేసులలో 22 ఓఎస్ 1 ఎంసి 1 డివిసి 1ఎక్సజ్ 15 సిసి అడ్మిషన్ 31 ఎస్టిసి 299 మొత్తం 370 బ్యాంకు ఆదాలత్ లో బోథ్ ఎస్బిఐ బ్యాంకు వారి ద్వారా 4 కేసులలో 577000 రూపాయలు రికవరీ ఐనట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో పిపి శ్రీధర్, ఏజిపి పంద్రం శంకర్, బార్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే, అంగద్ కేంద్రే సుభాష్, మోహన్ రావ్, రూపేందర్ సింగ్, హరీష్, విజయ్, జమీర్, దమ్మాపాల్, పోలీసు, బ్యాంకు అధికారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత



- శివ్వంపేట మాజీ జడ్పీటిసి సభ్యులు మహేష్ గుప్తా

**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన రెండు బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించి అప్పటికప్పుడే ఆర్థిక సాయం అందజేసిన శివ్వంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా ఉదార స్వభావం ఇది. మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మహేష్ గుప్తా శనివారం నాడు గ్రామానికి చేరుకొని బాధిక బాధిత కుటుంబాలను పరామర్శించి తన వంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన సఫాయి కార్మికురాలు అనారోగ్యంతో మృతి చెందిన రెడ్డి పల్లి రామమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నెలకు సరిపడే నిత్యవసర సరుకులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన నరసింహారెడ్డి,నాయిని దామోదర్ రెడ్డి, చింత స్వామి, పిల్లి శివకుమార్, బబ్బురి వెంకటేష్ యాదవ్, పిల్లి ఏ స్వాములు, మోనగారి సత్యనారాయణ, దప్పు నరసింహులు, సంద్ర సతీష్,పెద్దపులి శంకర్, కమ్మరి సురేష్, పిల్లి మధు, దాసరి రాములు, గులేగారి రామచంద్రం, టిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకుడు గౌస్



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు నీ సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో చింతకుంట సెక్రటరీ సౌమ్య, హెల్త్ ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ ఎలిజబెత్ రాణి మేడం, నర్సు బాయ్, ఐకెపి వివో ఏలు హరీష, అనురాధ, ఆశ వర్కర్లు పద్మ సుమలత ఐకెపి వివో అధ్యక్షురాలు విజయ, లావణ్య ని చింతకుంట గ్రామపంచాయతీలో సన్మానించారు. మైనార్టీ నాయకులు ఎండీ గౌస్ మాట్లాడుతూ మానవతా దృక్పథంలో భాగంగా నా వంతుగా సన్మానిస్తూ తల్లి ప్రేమ ప్రపంచంలోనే శ్రేష్టమైన అనుభూతి ఆమె త్యాగం ఆదరణ ప్రేమ మరియు మార్గదర్శకత్వం ఆనందమైనవి మన జీవితాలను అర్థవంతంగా మార్చే తల్లులందరికీ అక్కాచెల్లెళ్లకు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని మీ చిరునవే మా జీవన గీతం కావాలని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సౌమ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, ఫోటోగ్రాఫర్ ఎండి గౌడ్, కారోబారి దెబ్బడి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# హన్మాజీపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్, మాజీ వార్డు సభ్యులు చిలుక ప్రభాకర్ లావణ్య దంపతుల ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడి సెంటర్ లలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి చిన్నారుల తల్లులను శాలువలతో సత్కరించి మహిళల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా చిలుక ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి రంగంలో పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడి మగవాళ్ళ కంటే ప్రతిభావంతులమని నిరూపించుకునే స్థాయికి ఎదిగి వారు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఒకప్పుడు ఆడవారు వాకిలి దాటవద్దని ఆంక్షలు పెడితే.. వారు వంటింటికే పరిమితం కాకుండా అంతరిక్షంలోకి సైతం దూసుకు వెళ్లి చరిత్ర సృష్టించిన సునీత విలియమ్స్ లాంటి ఎందరో మహిళలు ఎంతోమందికి ఆదర్శమని అన్నారు. ఆడవారు ప్రత్యేక ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంతో కుటుంబాన్ని కూడా చక్కదిద్దె నైపుణ్యం, ఆర్థిక విషయాలపై అవగాహన, ముందు చూపుతో వారి ప్రోత్సాహంతో పురుషులు సైతం అనేక విజయాలతో ముందుకు వెళుతున్నారని అన్నారు. అవకాశాలు రాకపోయినా అవమానాలు ఎదురైన ఎవరో వచ్చి సహాయం చేస్తారని మహిళలు ఎదురు చూడటం లేదని ఆకాశం, అవకాశాల్లో సగంగా మేము అంటూ ముందంజలో దూసుకుపోతున్నారని చిలుక ప్రభాకర్ మహిళల గొప్పతనాన్ని చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుల లక్ష్మీరాజ్యం, అంగన్వాడీ టీచర్లు గొర్రె అమృత, వికృతి జూలి, ఆయమ్మ మునిగాల సుశీల, ఆశ వర్కర్లు గొర్రె ప్రవళిక, గొర్రె గౌతమి, ఎల్లాల మమత జల, వెంకట నరసవ్వ, సుమల, రేవతి, ఆడెపు సోనీ, కావ్య, విక్కుర్తి ఆంజనేయులు, ఆడెపు విజయ్, గొర్రె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులకు సత్వర పరిష్కారం

- జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మెగా లోక్ అదాలత్ ల ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి అన్నారు. జాతీయ న్యాయసేవా సాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మెగా లోక్అదాలత్ జరిగింది. అందులో భాగంగా వేములవాడ కోర్టులో మెగా లోక్ అదాలత్ ద్వారా..... కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న కేసులను ఈ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. అదాలత్ తీర్పునకు అప్పీల్ ఉండదని అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం రాజీయే రాజమార్గమని అన్నారు.

**కోర్టులో ఘనంగా మహిళా దినోత్సవం**

మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిని మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి మహిళా న్యాయవాదులను కోర్టు మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ లింగోజి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం



**చట్టం, శివ్వంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ విశ్వనాథ సుబ్రహ్మణ్యం జోన్ లయన్స్ క్లబ్ బాలనగర్ ఎలైట్ చైర్పర్సన్ 320 బి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, అదేవిధంగా స్వర్గీయ వి.లింగోజి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్వర్గీయ లింగోజి కుమారులు అయిన డాక్టర్ సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామాలలో వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను డాక్టర్ సుబ్రహ్మణ్యం ఘనంగా సన్మానించి ,మెమొంటోలు ,బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సేవా, స్నేహం, అనే సంకల్పం లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...

**చట్టం, రామకృష్ణాపూర్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చున్నం బట్టి ఏరియాలోని అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ కార్యాలయంలో చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కేకు కట్ చేసి మహిళా సోదరీమణులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సమానత్వం సాధికారత సాధించేలా ముందుకు నడవాలని, ఒక అమ్మగా ఆలిగా పోరాట జ్వాలవై ఆశయాల బాటవై ఈసృష్టికి మూలమై మానవుడి మనుగడకు ప్రాణమై అన్నింట్లో సగభాగమై ఆదేరువై ఆధరణై అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ డైరెక్టర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు వృద్ధులు, ఆడ పిల్లల భద్రత కొరకు "ఆటో ఇస్ సేఫ్ "కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలో 4000 లకు పైగా ఆటోలు ఉన్నాయని ఇప్పటికి వరకు 2000 లకు పైగా ఆటోలకు క్యూ ఆర్ కోడ్ లను వేయడం జరిగిందన్నారు. ప్రయాణికులకు భద్రత, నమ్మకాన్ని కల్పించాల్సిన అవసరం ఆటో డ్రైవర్లకు ఉందని తెలిపారు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు తొందరగా గుర్తించవచ్చునని అలాగే విలువైన వస్తువులు పోగొట్టుకున్నప్పుడు సులభంగా పట్టుకోవచ్చునని తెలిపారు. డ్రైవర్, ఓనర్ కానీ అందరి డీటేయిల్స్ పోలీసుల దగ్గర రిజిస్ట్రేషన్ చేయబడి ఉంటాయి కాబట్టి ప్రతి ఒక్కరు నమ్మకంతో ఆటోలు ఎక్కుతారు అలాగే ఎక్కిన వాళ్ళకి ధైర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, సబ్ ఇన్స్పెక్టర్ లు పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జీవితంలో ప్రతి మహిళా అమూల్యమే

**జర్నలిస్ట్ టైగర్ నరేందర్**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** జీవితంలో ప్రతి మహిళ అమూల్యమే అని జర్నలిస్టు ప్రశాంత్ కుమార్ అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళల గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. సృష్టికె అందం మహిళ. చరిత్రకు మొదలు మహిలే. ఎంతటి చరిత్ర సృష్టించిన మగాడైన ఒక స్త్రీకి కొడుకే. ఎంత మంది కొడుకులు ఉన్న కూతురు చూపించే ప్రేమే వేరు. తల్లిగా భార్యగా, కూతురినిగా, ఆమె చూపించే ప్రేమ ముందు ఎంత కష్టమైనా దూదిపింజల ఎగిరిపోతుంది. మహిళా గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. ఆమె ఒక అందమైన కావ్యం లాంటిది. ఆమె కోసం ప్రతి ఏడాది వచ్చే దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ దినోత్సవాన్ని ప్రపంచమంతా ఈరోజు ఘనంగా నిర్వహించుకుం ఎదుగుదలకు కారణమైన ప్రతి స్త్రీకి జీవితాంతం రుణపడి ఉండాలి. కుటుంబంలో, జీవితంలో, ఉన్న ప్రతి మహిళను గౌరవించడం మన విధి. ప్రతి ఒక్కరి జీవితం నీతోనే ప్రారంభమవుతుంది.స్త్రీనే ఈ ప్రపంచ సృష్టికర్త అలాంటి స్త్రీని గౌరవించాల్సిన బాధ్యత మన అందరిదీ. ప్రతి స్త్రీ తన కలలో సహకారానికి ఆనందానికి అర్హురాలు అలాంటి స్త్రీలు అందరూ ఆనందంగా ఉండాలని కోరుకోవాలి. అమ్మను పూజించు భార్యను ప్రేమించు సోదరిని దీవించు. గర్భంలో సృష్టిని దాస్తుంది గుండెల కొండంత బాధని దాస్తుంది ఇంతకంటే ఏం చెప్పగలం ఒక స్త్రీ గొప్పతనం. మహిళామూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

## ఏఆర్ పోలీస్ సిబ్బందితో దర్బార్ కార్యక్రమంలో ఎస్పీ కె. నారాయణ రెడ్డి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి జిల్లా ఏఆర్ పోలీస్ సిబ్బందితో శనివారం నాడు దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ సిబ్బంది తమ విధుల్లో, ముఖ్యంగా ఎస్కార్ట్ డ్యూటీ, గార్డ్ డ్యూటీ, జనరల్ డ్యూటీ, డ్రైవింగ్ డ్యూటీ, ఆఫీస్ వర్క్ తదితర సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను జిల్లా ఎస్పీ గారికి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను ప్రశాంతంగా ఆలకించి, వాటిపై సానుకూలంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది వ్యక్తీకరించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, తగిన అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అలాగే, "పోలీస్ డిపార్ట్మెంట్ అనేది క్రమశిక్షణకు మారుపేరు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి. ముఖ్యమైన విధుల్లో సమయపాలన పాటించడంతో పాటు, నీట్ టర్న్అవుట్ అనుసరించాలి. జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ మంచి గుర్తింపు పొందాలంటే, ప్రతి పోలీస్ అధికారి ఉత్తమంగా పనిచేయాలి. అందరూ బాధ్యతతో పనిచేసి, పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలి" అని, ఇక ముందు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనని సంప్రదించాలని, పోలీస్ సిబ్బంది సమస్యల కొరకు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కార్యలయం లో "ఫిర్యాదుల పెట్టె"ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధార్బంగా పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నా మహిళలకు మరియు జిల్లాలోని మహిళలందరికి జిల్లా ఎస్పీ గారు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఆర్ ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, ఏఆర్ హెచ్‌సీలు, ఏఆర్ పీసీలు, ఏఆర్ WPCలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు



**చట్టం నిజాంసాగర్ :** మహమ్మద్ నగర్ మండలంలోని కొన తండా కు చెందిన బోడ ప్రేమ్ సింగ్ గత మూడు నెలల క్రితం ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని భార్య బోడ గంగుబాయి నిజాంసాగర్ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఎస్ఐ శివ కుమార్ తెలిపారు. గతంలో సైతం ఇదేవిధంగా వెళ్లి తిరిగి వచ్చేవాడని తెలిపింది.కాని ఈ సారి వెళ్లి మూడు నేలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో పిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## జేసీఐ ఇందూరు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** జేసీఐ ఇందూరు ఆధ్వర్యంలో నిజామాబాదు నగరంలోని వీఎన్నార్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుళ్ళతో పాటు జేసీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కళాలలితను సన్మానించారు. అనంతరం వీఎన్నార్ పాఠశాల విద్యార్తుల మాతృమూర్తులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జేసీఐ అధ్యక్షురాలు పి.గౌతమి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జైపాల్ కాలే, పూర్వాధ్యక్షులు గంగాదాస్, యాదేష్ గౌడ్, లావణ్య, నయన్, జెసిఐ సభ్యులు సుకన్య, ప్రసన్న, రమాదేవి, రమ్య, వీణ తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- దుడ్డు సవిత



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఓడాట్పల్లి గ్రామంలో మార్చ్ 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు సవిత మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి అని అంతర్జాతీయ మహిళా దినం ప్రకటించి 115 సంవత్సరాలు అయింది ఆనాటి పెట్టుబడిదారీ వ్యవస్థలు కార్మికులు రోజుకు 14 నుంచి 18 గంటలు వెట్టిచాకిరితో మగ్గిపోయేవారు అని కార్మికుల శ్రమ దోపిడి తోని లాభాలు గడిచి ఫ్యాక్టరీలలో అణిచివేతను వివక్షను ఎదుర్కొని మహిళ కార్మికులు నెత్తురు దార పోసి వారి హక్కుల కోసం తెగించి పోరాడారు అని అన్నారు. మహిళలపై సాగుతున్న శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేతనాల కోసం మొదలైన పరిస్థితుల కోసం కలిగిన సౌకర్యాల కోసం పోరాటాలు చేయాలని అన్నారు. వర్గం కులం మతం జాతి జెండర్ సమస్యలన్నీ పరస్పర సంబంధాలను అర్థం చేసుకుంటా మహిళలు ఐక్యంగా పోరాడాలి. స్త్రీ పురుష సమానత్వంకై పోరాడాలని ఆధిపత్య పితృస్వామ్య భావజాలాన్ని వ్యతిరేకించాలని సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమించాలని కగర్ పేరుతో ఆదివాసీ మహిళలపై జరుగుతున్న మరణకాండను ప్రతిఘటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేసేంతవరకు పోరాడాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మార్చ్ 8 ని పోరాట స్ఫూర్తి జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యుగా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు సుమలత గంగు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు



**చట్టం ఆర్మూర్:** మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం రాష్ట్రం, దేశం, బాగుంటుందని, ఎక్కడ స్త్రీలు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని ఆర్మూర్ మున్సిపల్ పట్టణ తాజా మాజీ చైర్ పర్సన్ వన్నెల దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఆమె. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి, సాధికారతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశంలో మహిళా సాధికారత దిశగా గణనీయమైన పురోగతిని సాధిస్తోంది అన్నారు. చారిత్రాత్మకంగా అణగారిన వర్గంగా పరిగణింపబడిన భారతీయ మహిళలు, నేడు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విద్య, రాజకీయాలు, ఉద్యోగాలు, వ్యాపారం, క్రీడలు, కళలు ఇలా అన్ని రంగాల్లోనూ మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. మహిళలు తలుచుకుంటే సాధ్యం కానిది లేదని అన్నారు.

## కాంతి హై స్కూల్ ఆధ్వర్యంలో శక్తి మదర్స్ మీట్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంతి హై స్కూల్ వారు శక్తి మదర్స్ మీట్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లల మాతృమూర్తులందరినీ గౌరవించుకున్నారు. వారికి రకరకాల ఆటలు ఆడించి ఆనందపరిచి వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ శ్రీహరి తిరునగరి, డాక్టర్ శ్వేత, డాక్టర్ కె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. శ్రీహరి తిరునగరి మాట్లాడుతూ మహిళా శక్తికి తిరుగు లేదని, మహిళ లేకపోతే అసలు జీవనమే లేదని, ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందని, మన కోసం తన ఆరోగ్యాన్ని కూడా త్యాగం చేస్తుందనీ స్త్రీని కొనియాడారు. డాక్టర్ శ్వేత మాట్లాడుతూ స్త్రీలు కుటుంబం యొక్క బాధ్యతలు నిర్వర్తిస్తూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, అయితే కుటుంబం యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని స్త్రీ తమ ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, అప్పుడప్పుడు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఎటువంటి అనారోగ్యాన్ని అయినా ఆదిలోనే గుర్తిస్తే మంచి ట్రీట్మెంట్ ద్వారా అరికట్ట వచ్చని తెలిపారు. డాక్టర్ కే క్రాంతి కుమార్ గారు మాట్లాడుతూ చిన్నతనంలోనే చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని, ముఖ్యంగా ఆడపిల్లలకు హిమోగ్లోబిన్ విషయంలో చాలా జాగ్రత్తగా అవసరమని, మన సమాజంలో ఆడవారు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, అటువంటి ఆడవారు ఆరోగ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ఫౌండర్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ తన ప్రస్థానంలో తల్లి, భార్య, కూతురు, విద్యార్థినులు, ఉపాధ్యాయునిల రూపంలో ఎంతోమంది ఆడవారి ప్రోత్సాహం, వారి ముఖ్య పాత్ర ఉందని తెలియజేస్తూ వారిని అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు తమ పాఠశాలలోనే చదివిన విద్యార్థుల మాతృమూర్తులతో తమ పాఠశాల నూతన వెబ్సైట్ ను లాంచ్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

- సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలి..
- కొత్తగూడ ఎస్. ఐ.కుశ కుమార్.



మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్ అన్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పురస్కరించుకొని కొత్తగూడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ షన్ను ను కొత్తగూడ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సన్మానించారు.. ఈ సందర్భంగా కొత్తగూడా ఎస్సై కుశ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలన్నారు. ఆధిపత్యం, అణచివేతలు, ఆకలి, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు, అసమానతలు, సామాజిక, లింగ వివక్షత లేని నూతన సమాజ నిర్మాణం కావాలని చెప్పారు. సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలని ఆకాంక్షించారు. మనకు జన్మనిచ్చిన తల్లులకు, మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన చదువు మూలమైన తల్లి సావిత్రి బాయి పూలే, సేవకు నిలువెత్తు చిహ్నమైన మదర్ థెరిస్సా, పోరాటానికి ప్రతిరూపమైన చాకలి ఐలవ్వ, సామ్రాజ్యవాదంపై పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి ఇంకా వివిధ రంగాల్లో రాణించిన, రాణిస్తున్న, ప్రజా పోరాటాల్లో భాగమై శ్రమిస్తున్న ఎందరో, మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికీ సెల్యూట్ చేస్తున్నాం. సమానత్వం కోసం సాగిన సమరమే ఈదినోత్సవం కాబట్టి ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో, అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..

## "ఇన్నోవేటివ్ అరేనా" పేరుతో నారాయణ స్కూల్లో సైన్స్ ఫెయిర్



**చట్టం, హయత్ నగర్:** హయత్ నగర సూర్యా నగర్ కాలనీ, నారాయణ స్కూల్ లో శనివారం ఏర్పాటుచేసిన "ఇన్నోవేటివ్ అరేనా" సైన్స్ ఫేర్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన మన సంస్కృతి సంప్రదాయాలు గుర్తుచేసేలా వివిధ ఆలయ నమూనాలు, విద్యార్థుల వేషధారణలు, వారు రూపొందించిన యంత్రంగాలను పరిశీలించి వాటి యొక్క ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయవచ్చని, విద్యార్థులు చిన్న వయసు లోనే ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములై కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం ఎంతో అభినందించ దగ్గ విషయమని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తనను భాగస్వామ్యులు చేసినందుకు నారాయణ స్కూల్ సిబ్బందికి వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగానే శ్రీను,ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ మానస, జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్ర బాబు, ఇంచార్జి చంద్రశేఖర్, కోఆర్డినేటర్స్ అరుణ, వాణి, ప్రియాంక, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం న్యూస్ జహీరాబాద్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ లో నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ మహిళలతో కలిసి మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలలో మహిళకే ప్రథమ ప్రాధాన్యతనిస్తుందని గుర్తు చేస్తూ, అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పాటు మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అలుపెరుగని కృషి చేస్తుందని, సమాజంలో పురుషుడితో పాటుగా అన్ని రంగలలో మహిళలు సమాన పాత్ర పోషిస్తున్నారని, మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు మహిళ దినోత్సవ జ్ఞాపికలను అందజేసి, మహిళలకు శాలువా కప్పి సన్మానించడం జరిగింది.

## మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభ సందర్భంగా, వేములవాడ బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడ మున్నూరు కాపు సంఘంలో బీసీ సాధికారిత సంఘం నేతలు పలువురు మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళ సోదరీమనులను సన్మాణించిన అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనీ, అందుకు గాను బీసీ సాధికారిత సంఘం అండగా ఉంటుందని, మహిళా హక్కులను సంపూర్ణంగా వినియోగించుకోవాలని,పలు సమస్యలు వచ్చినప్పుడు మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని అందుకు బీసీ సాధికారిత సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారం కొరకు కృషిచేస్తుందని పొలాస నరేందర్ అన్నారు. జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు మారం కుమార్ మాట్లాడుతూ మహిళలు విద్యా వంతులు కావాలని, విద్యా వంతులు అయితే వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా, ఉన్నత ఉద్యోగ స్థానాల్లో ఉంటారని, మహిళ హక్కులను వినియోగించుకోగలుగుతారనీ మారం కుమార్ అన్నారు. బీసీ సాధికారిత సంఘం జిల్లా కార్యదర్శి కూరగాయల కొమురయ్య మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టడం జరుగుచుండేనని, వాటన్నిటినీ మహిళలు వినియోగించుకోవాలని, వంటింటికే పరిమితం కాకుండా, మహిళ శక్తిని చాటుకోవాలని, అన్ని రంగాలలో పురుషులతో సమానంగా దూసుకెళ్ళాలని కూరగాయల కొమురయ్య అన్నారు. రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి పొలాస వాసు, జిల్లా బీసీ సాధికారిత సంఘం మహిళ ప్రధాన కార్యదర్శి మెరుగు జల, పట్టణ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్ తదితరులు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం మహిళ కార్యదర్శులు, ముదాం మంజుల, అమిషెట్టి లహరి, జిల్లా మహిళ నేతలు కూసం సాధన, ఉయ్యాల లహరి లతో పాటుగా బీసీ సంఘం నేతలు ముధాం తిరుపతి, పిన్నింటి హన్మాండ్లు, సి హెచ్.రామస్వామి గౌడ్, చెను హేలపతి, ఉయ్యాల భూమయ్య గౌడ్, ఏ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య అవగాహన సదస్సు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** మహిళా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ జేమ్స్ ఆధ్వర్యంలో నిజామాబాదు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ గైనకాలజీ వైద్యురాలు డాక్టర్ అరుణ మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ పనికిరాదన్నారు. మన సమాజ అభివృద్ధికి, కుటుంబ ఆరోగ్యానికి మహిళల ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. అనంతరం డాక్టర్ అరుణతో పాటు కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ సుజాతను రోటరీ క్లబ్ ఆద్వర్యంలో సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు పద్మ శ్రీనివాస్, ప్రోగ్రామ్ చైర్మెన్ కోటగిరి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం చట్ట సాధనకై దశల వారీగా ఉద్యమం







- **రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేయాలి**
- **షాద్‌నగర్ బస్టాండ్‌లో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం**
- **ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి**

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డి) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశన్నగారి భుజంగరేడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కోని రాజు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకురావడానికి మార్చి 1 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభించారు. ఈ ఉద్యమంలో భాగంగా షాద్‌నగర్ పట్టణంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని అశన్నగారి భుజంగ రేడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీను, మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యుడు జై స్వరాజ్ పార్టీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారని తెలిపారు. రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12,769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్లు, 32 జిల్లా పరిషత్లు ఉన్నాయి. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే విధంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పంచాయతీ రాజ్ చట్టానికి మరియు మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి, ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లలో సవరణలు చేసి, ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే, గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి, మండల ప్రజా పరిషత్ లలో 1,080 మందికి, జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశం ఉంది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు (నామినేట్) ప్రతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేస్తామని ప్రకటించడం జరిగిందని అన్నారు. 2025 మార్చి 1 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అబ్బే సంతోష్, మహిళ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మహిళా అవార్డు



**చట్టం, రామకృష్ణాపూర్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా బెల్లంపల్లి మండలంలో ఎన్.ఆర్.జి.ఎస్ అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణాపూర్ పట్టణం శివాజీ నగర్ ఏరియాకు చెందిన డోలకల ఎస్తేరు డేవిడ్ కు మహిళా దినోత్సవం రోజున అరుదైన గౌరవం దక్కడంతో పాటు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ కుమార్ దీపక్ చేతుల మీదుగా శనివారం ఉత్తమ మహిళ అవార్డును అందుకున్నారు. అనంతరం ఆమెను ఘనంగా శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు, ఉన్నత అధికారులు ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## బాధితులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం..

- **ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్**



**చట్టం, బాన్సువాడ :** బీర్కూరు మండల కేంద్రంలో గతవారం విద్యుత్ ఘాతంతో మూడు పెంకుటిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయి రోడ్డును పడ్డ బాధితులను ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో ప్రభుత్వ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచరం భాస్కర్ రెడ్డి అగ్ని బాధిత కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సాయం అందించారు ఒక్క ఒక్కరికి 10000 ఆర్థిక సహాయం చేసినారు ముగ్గురి కుటుంబ లకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మించి ఇస్తాను అని భరోసా కల్పించారు.. ఈ సందర్భంగా అయన విచారం వ్యక్తం చేసి,బాధితులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటారని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాల కుల పెద్దలు బీర్కూర్ గ్రామ పెద్దలు, బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శామల గ మియపురం శశికాంత్,మాజీ ఎంపీటీసీ సందీప్, విజయ్ ప్రకాశ్ యమా రాములు, అవారి గంగారాం సంబు రాజు పటేల్, అరిఫ్ లయాక్, మన్నా న్, లాడగం గంగారాం సానేపు గంగారాం కొరిమే రఘు తదితరులు ఉన్నారు.

## బస్టాండ్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణా రాష్ట్రారోడ్డు రవాణా సంస్థ డిపో బస్టాండ్ లో శనివారం రోజు అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను డిపో మేనేజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మహాత్మ జ్యోతి పూలె ఇంటర్, డిగ్రీ కాలేజీ మునిపల్లి, ప్రిన్సిపాల్ అనూష, వైస్ ప్రిన్సిపాల్ నళిని హాజరయ్యారు. ఆర్మూర్ పరిసర ప్రాంతం నుండి అనునిత్యం ప్రయాణించే ప్రయాణికులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పది మంది ప్రయాణికులకు శాలువాలతో సన్మానం చేశారు. డిపో లోని మహిళ కండక్టర్ లకు డిపోలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పారు, మెకానికల్ ఫోర్ మెన్ గంగకిషన్, ఆఫీస్ సూపరింటెండెంట్ మురళిధర్, చక్రవర్తి, యూత్ అశోక్, ఎస్డిఐ నర్సయ్య, డిపో మహిళా కండక్టర్లు, సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలే ఈ సృష్టికి మూలం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం ఆలూరు మండల కేంద్రంలో శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే, వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న మహిళలను ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం ముక్కెర విజయ్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, ముత్యం, నవనీత్, సంజీవ్, మహేష్, నారాయణ, చిరంజీవి, రాజలింగం, సంతోష్, మనోహర్, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం ఆశ వర్కర్లకు సన్మానం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు ఏఎన్ఎం, ఆశ వర్కర్స్ లకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా వారి సేవలను గుర్తించి మహిళలు అన్ని రంగాల్లో విజయవంతం కావాలని ప్రతి రంగంలో మహిళలు పురుషులతో సమానంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి, మహిళలకు ప్రతి రంగంలో పెద్దపీట వేస్తున్నారని అన్నారు. కావున అందరూ కూడా తోటి మహిళలను గౌరవించాలని వారి అభివృద్ధికి మనం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మాయి శ్రీను, ఇసుబ్, జమీల్, ఎర్రం లింగం, హైమద్, మాన్పూర్ భూమేష్, కాంతం చిన్నయ్య, ఎడ్డిగారి నిఖిల్, కదిర్, దేవేందర్, మన్నె సాగర్, రఫీక్, మేరా శ్రీను, కిరణ్, తిమ్మల శివ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నలందలో ఘనంగా మహిళ దినోత్సవం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి శివారులో గల నలంద హై స్కూల్లో శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ, మహిళా సమాజంలో అనేక పాత్రలు నిర్వహిస్తు తల్లిగా, సోదరిగా, భార్యగా చాల పాత్రలు నిర్వహిస్తూ, అందరికంటే ముందుగా మేలుకొని అందరికంటే చివరన పడుకొని కుటుంబానికి సేవ చేస్తున్నదన్నారు. మహిళలు చేసే సేవకు విలువ కట్టలేనిదన్నారు. అటువంటి మహిళామూర్తులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపల్ సాగర్, మాట్లాడుతూ మహిళలు భర్తలలో సగ భాగమని, భూమికి ఉన్నటువంటి ఓపికతో కుటుంబాన్ని పోషించడం చాలా సంతోషం అన్నారు. జగత్తుకు మహిళలే దీపమని ఆయన తెలియజేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయినిలను కరెస్పాండెన్స్ ప్రసాద్, ప్రిన్సిపల్ సాగర్ లు పూలమాల, శాలువతో సత్కరించి మెమోంటోతో పాటు చీరలను బహూకరించి మహిళల విలువను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## లిల్లీపుట్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని లిల్లీపుట్ పాఠశాలలో శనివారం రోజు మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. వారికి మ్యూజికల్ చైర్, వన్ మినిట్ గేమ్, బెలూన్స్ గేమ్, వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ, ఇలాంటి ఆటలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేశారని వారి అనుభవాలను తెలియజేశారు. ఉపన్యాస పోటీలలో మహిళలు చాలా చురుగ్గా పాల్గొన్నారు. సమాజంలో మహిళల పాత్ర ఏంటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని మహిళలు వంటి ఇంటికే పరిమితం కాకుండా ప్రతిదాంట్లో ముందడుగు వేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి చాలామంది మహిళలు ఉపన్యాసం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జ్యోతి, డెంటిస్ట్ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఈ విధంగా ప్రోగ్రాం నిర్వహించి వారిని సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ముఖ్యంగా పనుల్లో పడి తమ ఆరోగ్యాన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోగ్యం పట్ల కచ్చితంగా ఉండాలని తెలిపారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ రామకృష్ణ, మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర చాలా ప్రాముఖ్యమైనది తాను ఒక తల్లిగా, భార్యగా, చెల్లిగా, కూతురిగా, ప్రతి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తుందని అలాంటి మహిళలకు ఎన్ని కార్యక్రమంలు నిర్వహించిన తక్కువేనని అన్నారు. అనంతరం మహిళలందరితో కేక్ కటింగ్ చేయించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, మహిళలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలం కేశవపట్నంలో దేవసేన గ్రూప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే ఈ మహిళా దినోత్సవాన్ని మహిళలందరూ కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుకొని ఈ వేడుకలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషదాయకమని ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి పల్లె స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, కళావతి, శ్రీదేవి రాధా, మహేశ్వరి, శారదా, స్వప్న,లక్ష్మి, వనిత, అఖిల, సుష్మ, లలితా, మంగా, ఉమా, అనిత, కోమల, కనకమ్మ, శాంత తదితరులు పాల్గొన్నారు.

## రుణాలు చెల్లించాలని బ్యాంకుల వేధింపులు



**చట్టం :శంకరపట్నం :** పాడి గేదెల పెంపకం కోసం 9 సంవత్సరాల క్రితం బ్యాంకులో రుణాలు తీసుకున్న పాడి రైతులు, కొంత డబ్బు చెల్లించినప్పటికీ, బ్యాంకు అధికారులు మిగిలిన రుణం మరియు వడ్డీతో కలిపి లక్ష రూపాయలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రుణాలు తీసుకున్న డబ్బు చెల్లించకపోతే ఇంటికి తాళం వేస్తామని బెదిరిస్తున్నారని రైతులు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాడి రైతులు 9 సంవత్సరాల క్రితం పాడి గేదెల పెంపకం కోసం బ్యాంకులో రుణాలు తీసుకున్నామని, కొంత రుణం చెల్లించినప్పటికీ, బ్యాంకు అధికారులు మిగిలిన రుణం మరియు వడ్డీ కలిపి లక్ష రూపాయల పైనే చెల్లించాలని, డబ్బు చెల్లించకపోతే ఇంటికి తాళం వేస్తామని బ్యాంకు అధికారులు పాడి రైతులను బెదిరిస్తున్నారు. దీనితో పాడి రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు.ఈ పరిస్థితిలో పాడి రైతులకు సహాయం అందించాలని మరియు బ్యాంకుల వేధింపులను ఆపాలని కోరుతూ రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. రైతు రుణమాఫీ లాగానే పాడి రైతుల ఇల్లు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ సమావేశంలో గరిగే కోటేశ్వర్, మొలుగూరి తిరుపతి గౌడ్, జనగాం రమేష్, దొంగల సతీష్, దొంగల లక్ష్మణ్, బోడ తిరుపతిరెడ్డి, తిప్పిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జంబీ హనుమాన్ ఆలయంలో అన్నదానం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణం నందు శనివారం రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇలాగే ప్రతి శనివారం భక్తులు అధిక సంఖ్యలో రావాలని ఇట్టి కార్యక్రమానికి జయప్రదం చేయుటకు దాతలు ముందుకు రావాలని దాతలు ముందుకు వస్తే ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం, శనివారం రోజు సాయంత్రం ఏడు గంటల నుండి 9 గంటల వరకు భజన భక్తి కార్యక్రమము, అల్పాహారము కలదని ఆ హనుమంతుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ రేగుల సత్యనారాయణ, డైరెక్టర్ దోండి రమణ, నారాయణరెడ్డిలు తెలిపారు.

## ఆపన్న హస్తాల కోసం చిన్నారి ఎదురుచూపు




**చట్టం ఆర్మూర్ :** నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పచ్చల నడకుడ గ్రామానికి చెందిన 10 సంవత్సరాల వయసున్న ముస్కు నిఖిలేష్ గత కొన్ని నెలలుగా మిక్స్డ్ ఫినోటైప్ అక్యూట్ లుకిమియా, బ్లడ్ క్యాన్సర్ ఎంపిఎఎల్, రోగంతో బాధపడుతున్నాడు. ఈ చిన్నారి పచ్చల నడుకుడకు చెందిన ముస్కు నవీన్, మనోజ దంపతులకు చెందిన సంతానం కాగా, కుమారుడు నిఖిలేష్, కుమార్తె వైష్ణిక ఉన్నారు. నిఖిలేష్ ప్రస్తుతం హైదరాబాదులోని యశోద ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆపన్న ఆస్థాల కోసం ఎదురుచూస్తున్నారు. వీరిది అసలే పేదకుటుంబం. దానికి తోడు ఆ చిన్నారి అనారోగ్యం బారిన పడటం దీంతో ఆ కుటుంబం పై పూర్తిగా ఆర్థిక భారం పడుతుంది. హైదరాబాదులో ఆ చిన్నారి రోగాన్ని నయం చేసేందుకు ఖరీదైన యశోద ఆసుపత్రికి వెళ్లి వైద్య చికిత్స అందించాల్సిన పరిస్థితి తలెత్తింది. కానీ కేవలం ఐదు రోజులకే ఆసుపత్రిలో డబ్బులు చెల్లించేందుకు ఆ కుటుంబానికి ఆర్థిక భారంతో దయనీయ పరిస్థితి తయారయిందని వాపోతున్నారు. కేవలం ఐదు రోజుల్లోనే ఆ చిన్నారి నిఖిలేష్ చికిత్స కోసం ఆసుపత్రిలో 15 లక్షల రూపాయలను జమ చేసిన, బాకీలు తెచ్చిన డబ్బులతో ఆ పేద కుటుంబం వారి సుపుత్రుడి ఆరోగ్యం కోసం వెచ్చించారు. ఇంకా ఆ చిన్నారి రోగం పూర్తిగా నయం అయ్యేందుకు 60 లక్షల అవసరం ఉన్నట్లు యశోద ఆసుపత్రి వైద్య బృందం తెలిపినట్లు ఆ చిన్నారి కుటుంబం ఆవేదన చెందుతుంది. చిన్నారి తండ్రి నవీన్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ వెళ్లి చిన్నారి రోగం విషయం తెలుసుకొని ఇటీవలే వారం రోజుల కిందట స్వదేశానికి వచ్చి హైదరాబాదు లోని యశోద ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఈ చిన్నారి రోగం నయం చేసేందుకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి ఆపన్న హస్తాలను అందించాలని ఆ ఇరువురు దంపతులు కోరుతున్నారు. మా చిన్నారి రోగం నయం చేసేందుకు మద్దతు ఇవ్వాలని వేడుకుంటున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మా చిన్నారుడికి వచ్చిన రోగాన్ని నయం చేసేందుకు చేసే ప్రతి సహాయం మాకు ఎంతో విలువైనదని సహాయం అందించాలని కోరుతున్నారు. మాకు మా చిన్నారి ఆరోగ్యం కోసం అందించే సహాయం ఎంతో విలువైనదని స్పందించాలని తల్లి తండ్రులు కోరుతున్నారు. మీ సహాయాన్ని నవీన్ సెల్ నెంబర్: 9494719197. మనోజ సెల్ నంబర్:9100520500 అమౌంట్ ను ఫోన్ పే చేసి మా చిన్నారి నిఖిలేష్ కు కలిగిన రోగాన్ని నయం చేసేందుకు పెద్ద మనసుతో స్పందించి తమను ఆదుకోవాలని చేయూత నందించాలని వారు కోరుతున్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు: ఎస్. ఐ కుశ కుమార్



**చట్టం,కొత్తగూడ :** మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని కొత్తగూడ ఎస్ఐ కుషకుమార్ హెచ్చరించారు. శనివారం నాడు కొత్తగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాదె వాగు దగ్గర వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇవ్వొద్దని, మైనర్లు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనదారులకు జరిమానాలు విధించడం మా అభిమతం కాదని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై పైనులు విధిస్తామన్నారు. స్పీడ్ లేజర్ గన్, డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ పని తీరును వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే 70 శాతం ప్రమాదాల భారీ నుండి తప్పించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు..ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు...

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
ఆదివారం
09.03.2025


# రైతు అన్న కష్టాలు ..



- ప్రభుత్వం ఆదుకోవాలని విన్నపం..
- బొంపల్లి రైతు మొర..

**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** కండ్ల ముందే ఎండుతున్న పంట కన్నీళ్లు పెడుతున్న రైతన్న కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో మూడున్నర ఎకరాలు వరి నాట్లు వేయగా ఉన్న బోరులో నీరు రాకపోవడంతో పంట ఎండిపోవడంతో రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తన పంట చేను చూడాలని రైతు మొగ్గం రమేష్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కలిసి మొరపెట్టుకున్నారు .దీంతో ఆయన పంట చేను వెళ్లి పరిశీలించగా ఎండిన పొలం దర్శనమిస్తుంది భూగర్భ జలాల అడుగంటి బోరులో నీళ్లు రాకపోవడం పంట కాపాడుకోవడానికి మరో బోరు తవ్వించిన నీరు పడకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు లబోదిబోమంటున్నాడు. పెట్టుబడి ఖర్చు కౌలు పైసలు తడిసి మోపెడై అప్పుల పాలు అవుతున్నానని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. మూడున్నర ఎకరాలకు 80,000 కౌలు ఇచ్చి రైతు రమేష్ వ్యవసాయం చేస్తున్నారు గ్రామానికి దగ్గరలో ఉండడంతో ఇతర పంటలు పెడితే కోతుల బెడద ఉందని వరి నాటు వేశాడు వేసిన నెల రోజులకే ఉన్న బోర్ నుంచి మీరు రావడం లేదని మళ్లీ కొత్త బోర్ వేసిన నీళ్లు పడకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు అయోమయంలో పద్దారు ఎలాగైనా తమను కాపాడాలని కెసిఆర్ పాలనలో ఏనాడు కరువులు చూడలేదని రైతు రమేష్ కన్నీరు మున్నీరు విలపించారు. గతంలో ఇలాంటి కరువు చంద్రబాబు హయాంలో వచ్చిందని మళ్లీ ఆయన శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి కావడంతోనే మళ్లీ కరువు చూస్తున్నామన్నా రూఎలాగైనా తమను ప్రభుత్వమే ఆదుకోవాలని లేకపోతే తమకు బతకడమే కండ్ల ముందే ఎండుతున్న పంట కన్నీళ్లు పెడుతున్న రైతన్న కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో మూడున్నర ఎకరాలు వరి నాట్లు వేయగా ఉన్న బోరు లో నీరు రాకపోవడంతో పంట ఎండిపోవడంతో రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తన పంట చేను చూడాలని రైతు మొగ్గం రమేష్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కలిసి మొరపెట్టుకున్నారు దీంతో ఆయన పంట చేను వెళ్లి పరిశీలించగా ఎండిన పొలం దర్శనమిస్తుంది భూగర్భ జలాల అడుగంటి బోరులో నీళ్లు రాకపోవడం పంట కాపాడుకోవడానికి మరో బోరు తవ్వించిన నీరు పడకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు లబోదిబోమంటున్నాడు పెట్టుబడి ఖర్చు కౌలు పైసలు తడిసి మోపెడై అప్పుల పాలు అవుతున్నానని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. మూడున్నర ఎకరాలకు 80,000 కౌలు ఇచ్చి రైతు రమేష్ వ్యవసాయం చేస్తున్నారు గ్రామానికి దగ్గరలో ఉండడంతో ఇతర పంటలు పెడితే కోతుల బెడద ఉందని వరి నాటు వేశాడు వేసిన నెల రోజులకే ఉన్న బోర్ నుంచి మీరు రావడం లేదని మళ్లీ కొత్త బోర్ వేసిన నీళ్లు పడకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు అయోమయంలో పద్దారు ఎలాగైనా తమను కాపాడాలని కెసిఆర్ పాలనలో ఏనాడు కరువులు చూడలేదని రైతు రమేష్ కన్నీరు మున్నీరు విలపించారు గతంలో ఇలాంటి కరువు చంద్రబాబు హయాంలో వచ్చిందని మళ్లీ ఆయన శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి కావడంతోనే మళ్లీ కరువు చూస్తున్నామన్నా రూఎలాగైనా తమను ప్రభుత్వమే ఆదుకోవాలని లేకపోతే తమకు బతకడమే కష్టం అవుతుందని కన్నీళ్లు పెడుతూ చెప్పారు. రైతు రమేష్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు కుమ్మరి సురేష్ ఓదార్చి చారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు వచ్చేకాలం రైతులదేనని కొన్ని ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ జెడ్పిటిసి రైతుకు ధైర్యం చెప్పారు అవుతుందని కన్నీళ్లు పెడుతూ చెప్పారు. రైతు రమేష్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు కుమ్మరి సురేష్ ఓదార్చి చారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు వచ్చేకాలం రైతులదేనని కొన్ని ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ జెడ్పిటిసి రైతుకు ధైర్యం చెప్పారు.

## ఉమ్మడి నిజామాబాద్ శ్రమ దోపిడీ నుంచి విముక్తి కల్పించాలి...

**(చట్టం కామారెడ్డి ప్రతినిధి ):** కనీస వేతనాల చట్టం ప్రకారంగా మాస్టర్ రోల్, లాంగ్ బుక్కులు ఇవ్వకుండా బీడీ కమిషన్ ఏజెంట్లు, టేకేదార్ల ద్వారా బీడీ కార్మికుల శ్రమను చాటన్ పేరుతో పరోక్ష శ్రమ దోపిడికి గురిచేస్తు నెలలో ఒకరోజు వెట్టి చాకిరికి కారణం అవుతున్న ఎంఎస్ సాజ్ ఎంటర్ ప్రైజెస్, చారు భా య్ బీడీ వర్క్స్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని అల్వాల్ శ్రీనివాస్ నిజామాబాద్ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అం దజేశారు. ఈ కంపెనీ అన్ని సెంటర్లలో బ్రాంచ్లలో తన మేనేజ్ మెంట్, ఏజెంట్ల ద్వారా చేయిస్తున్న శ్రమ దోపి డీపై సంబంధిత శాఖ అధికారులతో బహిరంగ విచారణ జరిపి బీడీ కార్మికులకు న్యా యం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళ బీడీ కార్మికులను చాటాన్ బీడీ శ్రమదోపిడి నుంచి కాపాడాలని కోరారు. ఒకరోజు శ్రమ దోపిడీ నుంచి విముక్తి కల్పించాలని విన్న వించారు. కనీస వేతనాలు ఇప్పించాలని వివరించారు.

## రాజంపేటలో చోరీ...

**చట్టం కామారెడ్డి ప్రతినిధి:**రాజంపేట పోలీస్ స్టేషన్ప రిధిలో రాజంపేట గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తుల ఒకరి ఇంట్లో దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం..రాజంపేట గ్రామానికి చెందిన మాణిక్య రాజమణి ఈనెల 5న కామారెడ్డిలో నివాసం ఉండే తన కూతురు ఇంటికి వెళ్లింది. ఇది గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం ఇంటి తాళం పగుల గొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటిలోని బీరువాలో దాచిన మూడున్నర తులాల బంగారం నెక్లెస్, రూ.10వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితురాలు మాణక్య రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరు సభ్యులను అరెస్టు చేసినట్లు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో అంతర్రాష్ట్ర దొంగల ముఠా కి చెందిన ఇద్దరు వ్యక్తుల వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, నర్సి పట్టణానికి చెందిన షేక్ ఇమ్రాన్ ఇస్మాయిల్, షేక్ వాజిద్ అనే ఇద్దరు వ్యక్తులు గత మూడు సంవత్సరాల నుండి కామారెడ్డి పట్టణంతో పాటు దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఏరియాల్లో గల పలు ఇండ్లలో దొంగతనాలు చేశారన్నారు. దొంగతనం చేసిన సొత్తుని దెగ్లూర్ ఏరియా లో వ్యక్తులకు అమ్మేవారని చెప్పారు. దాదాపుగా 30 40 ఇండ్లలో తాళం పగులగొట్టి దొంగతనాలు చేసినట్టుగా వీరు ఒప్పుకున్నట్లు తెలిపారు.ఈ రోజు ఉదయం కామారెడ్డి కి దొంగతనం చేయు నిమిత్తమై వచ్చిన వీరిని, రైల్వే స్టేషన్ ఏరియా లో పట్టుకునట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి దొంగతనం చేసిన ఆభరణాలు రికవరీ చేసి, మిగతా వారిపై తదుపరి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ దొంగలను పట్టుకోవడంలో కామారెడ్డి సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ ఉస్మాన్, సిబ్బంది సురేందర్, రవి, గణపతి, శ్రవణ్, రాజేందర్, కిషన్ లు, పట్టణ సీఐ, రూరల్ సీఐ, రూరల్ ఎస్ఐ లు, సిబ్బంది కష్టపడి, ఆధారాలతో సహా పట్టుకున్నందుకు వీరిని జిల్లా ఎస్పీ, ఏఎస్పీలు అభినందించారు.

## ఇంట్లో గొడవపడి వ్యక్తి మృతి



**చట్టం కొల్చారం :** కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన మృతుడు అగు ఎరుకల సుధాకర్ తండ్రి పెంటయ్య వయసు 56 సంవత్సరాలు కుల మేరుగాలి వృత్తి వ్యవసాయం గ్రామము చిన్నగనాపూర్ మండల్ కొల్చారం గారు మద్యానికి బానిసై ప్రతిరోజు తాగి ఇంట్లోకి వచ్చి గొడవ పడేవాడు. రెండు రోజుల క్రితం తన కుటుంబ సభ్యులు మృతుడికి మద్యం తాగవద్దు అని చెప్పగా వినకుండా రోజు మద్యం కు డబ్బులు ఇవ్వమని తన భార్య మంజులతో గొడవ పడేవాడు అదే మాదిరిగా నిన్న తేది 07.03 .2025 నాడు ఉదయం అందాజ 10:30 గంటలకు మద్యం తాగడానికి మంజుల డబ్బులు ఇవ్వనందున ఇంట్లో నుండి ఇంట్లో నుండి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదు. అదే రోజు రాత్రి అందాజా 9:30 గంటల సమయంలో ఎరుకల పోచయ్య, మృతుడగు సుధాకర్ రంగంపేట గ్రామంలో గల వైన్స్ కు ఎదురుగా ఉన్న ఫర్టిలైజర్ షాప్ పక్కన చనిపోయి ఉన్నాడని తెలుపగా తన కుటుంబ సభ్యులు అందరూ వెళ్లి చూడగా నిజంగానే మృతులు చనిపోయి ఉన్నాడు. మృతుని పక్కనే ఆఫీసర్ ఛాయిస్ విస్కీ బాటిల్ త్రాగినది ఉన్నది.మృతుడు అట్టి మధ్యము ఎక్కువ తాగడం వలన చనిపోయినట్లు కనబడుచున్నది. ఫిర్యాదుదారుడు ఫిర్యాదుగా నేను ఎస్ఐపి మొహమ్మద్ గౌస్ ఈరోజు తేదీ 08.03.2025 నాడు ఉదయం 8 గంటల సమయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మున్నూరు కాపు మండల యూత్ అధ్యక్షులుగా శెట్టిపల్లి విష్ణు



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం మున్నూరు కాపు మండల యూత్ అధ్యక్షులుగా శెట్పల్లి విష్ణు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మున్నూరు కాపు మండల మహిళా అధ్యక్షురాలుగ తోట అనసూయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మరియు మున్నూరు కాపు మండల రైతు అధ్యక్షులుగా ధర్పల్ అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ఈరోజు బిచ్కుంద మున్నూరు కాపు సంఘంలో మున్నూరు కాపు కుల పెద్దలు మరియు ప్రతి గ్రామ మున్నూరు కాపు అధ్యక్షులు, మరియు బిచ్కుంద మండలం మున్నూరు కాపు అధ్యక్షులు ధర్పల్లి సంతోష్, టౌన్ అధ్యక్షులు సాయిని అశోక్, మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు నాల్చారు రాజు, నాగనాథ్, సోపన్ సార్, గడ్డం అరవింద్, దర్పల్ గంగాధర్, పోతుల్ లింగురం, లక్ష్మీనారాయణ, హాజి లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్




**చట్టం మెదక్ ప్రతినిధి :** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో మెదక్ అవుట్డోర్ స్టేడియం నందు జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద హాజరై విద్యార్థులతో సరదాగా ఫుట్బాల్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు సాధించిన విజయాలు వారికి ఉన్న అడ్డంకులు, అనుభవిస్తున్న సమస్యలు వాటి పరిష్కారం ఆలోచించడానికి ఏర్పాటు చేసే కార్యక్రమమే ఈ మహిళా దినోత్సవం అన్నారు. ఇక్కడున్న క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చేసారి మరింతమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. భవిష్యత్తులో ఏం సాధించాలనే విషయమై మీకంటూ ఒక కలల పుస్తకాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీ కాళ్ళ మీద మీరు నిలబడే లాగా మీకంటూ ఒక వ్యక్తిత్వాన్ని ఏర్పాటుచేసుకోవాలని అన్నారు.మీ ఆర్థిక మరియు భావ స్వాతంత్రం మీ చేతుల్లో ఉండేలాగా మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గర్వపడాలి. మీ మీద నిర్ణయాధికారం స్వేచ్ఛ మీకు ఇవ్వగలగాలి. ఆ రకమైన స్థాయికి మీరు ఎదగాలని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ సహకారంతో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో అన్ని క్రీడలలో జాతీయస్థాయిలో రాణించిన జిల్లా క్రీడాకారులకు (బాలికలు మరియు మహిళలలకు) స్పోర్ట్స్ కిట్స్ అందజేశామన్నారు. చేగుంట, నర్సాపూర్, తూప్రాన్, మనోహరాబాద్, కౌడిపల్లి, మెదక్ మరియు పాపన్నపేట మండలాల నుండి సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, ఫుట్బాల్, క్రికెట్, జిమ్నాస్టిక్స్, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలలో మెదక్ జిల్లా తరపున ఎంపికై జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రావీణ్యం కనబరచారన్నారు. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ సహకారంతో ఫుట్బాల్ క్రీడాకారులు నిత్యం శిక్షణ పొందడానికి ఇప్పటికే 8 టిప్పర్ల ఇసుకను ఫుట్బాల్ గ్రౌండ్లో వేయడం జరిగిందన్నారు. తద్వారా ఫుట్బాల్ ఆడేందుకు క్రీడాకారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం (స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ) జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోష, నిర్వాహకులు మెదక్ ఫుట్బాల్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, వినయ్ సభ్యులు రామచందర్, ప్రశాంత్ ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ బాధ్యులు గోపాల్ గౌడ్, బాలకృష్ణ రామ్ చందర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, శ్యాం సుందర్ శర్మ, మహిపాల్, రాజేందర్, డా• నరేష్, శ్యామ్, దేవేందర్ రెడ్డి, గోవర్ధన్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్, ఉపాధ్యక్షులు ఎం ఎల్ ఎన్ రెడ్డి శిక్షకులు ప్రకాష్ మరియు స్టేడియం బాధ్యులు సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

## నందిని కళాబృందం చే ఎయిడ్స్ పై అవగాహన



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం ఐలాపూర్, తడగం గ్రామాలలో వై ఆర్ జి క్యారీ సిఎల్ డబ్ల్యూ స్టేట్ మేనేజర్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం నందిని కళాబృందం చే ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎల్ డబ్ల్యూ హెల్త్ వర్కర్ వడ్డీ రవి మాట్లాడుతూ జిల్లా డిఆర్పి గర్జన సుధాకర్, వారి సహకారాలతో గ్రామాలలో రిస్కు(ఎయిడ్స్) తగ్గించడానికి నందిని కళాబృందం చే పాటల రూపంలో ఈ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. గ్రామాలలో రిస్కు తగ్గించడానికి గ్రామస్తుల సహాయ సహకారాలు ఎంతో అవసరం ఉందని అలాగే గ్రామస్తులు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలను అందించాలని కోరారు. గ్రామాలలో రిస్కు తగ్గించడానికి ఆశవర్కర్లు, ఐకెపి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో రిస్కు తగ్గించడానికి పాటుపడుతున్న హెల్త్ వర్కర్ రవిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, కరోబార్ సుధాకర్, ఐకెపి సిబ్బంది గౌతమి, వనజ, ఆశ వర్కర్లు శ్రీదేవి, విజయ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా చింతిరెడ్డి పద్మ



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన చింతిరెడ్డి పద్మ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలుగా రెండవసారి నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం డీసీసీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఆమె ఈ నియామకం పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి కృషి చేసిన డీసీసీ అధ్యక్షుడు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళ ఉద్యోగులకు సన్మానం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా నియోజకవర్గం డొంకేశ్వర్ మండల కేంద్రంలో శనివారం రోజు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు భూమేష్ రెడ్డి, ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించి మహిళా ఉద్యోగులు, ఆశ వర్కర్లను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**చట్టం, రామకృష్ణాపూర్:** టీజీఎన్పీడిసీఎల్ సంస్థ మంచిర్యాల డివిజన్, టౌన్ 1 ఆధ్వర్యంలో వారి కార్యాలయం నందు విద్యుత్ ఉద్యోగులు మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కేకును కోసి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా శాలవాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీ వేణుగోపాల్, శ్రీనివాస్ సెక్షన్ ఏఈ సంధ్యారాణి, సబ్ ఇంజనీర్లు నాగ శ్వేత, తిరుమలేశ్వరి, ప్రితం, శ్రీనివాస్, ఎస్.ఎల్.ఐ ప్రభాకర్, ఎల్.ఐ లక్ష్మణ్, లైన్మెన్లు రమేష్, ముత్తయ్య, శ్రీనివాస్, మల్లయ్య, వినోద్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల సేవలు అభినందనీయం...



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** విధి నిర్వహణలో మగ వారితో సమానంగా పాల్గొంటున్న మహిళా పోలీసుల సేవలు అభినందనీయమని కామారెడ్డి రూరల్ సీఐ రామన్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా.. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. అనంతరం మహిళా పోలీసులు శిరీష, భార్గవి, స్నేహ ప్రియ, రాజేశ్వరి, మాధురి, చంద్ర కళను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవునిపల్లి ఎస్సై రాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 89వ, వారానికి చేరిన హన్మన్ చాలీసా పారాయణం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రతీ శనివారం నిర్వహించే హన్మన్ చాలీసా, కార్యక్రమం నేటికి 89వ, వారానికి చేరింది. కాలనీలోని భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుతున్నారు. ఈ సందర్భంగా కవిత ఎలక్రికల్ పార్టనర్ లో ఒక్కరైనా యజమాని పుప్పాల పోషెట్టీ, సామాజిక, సేవలను, హిందు దేవాలయాలకు వాటి అభివృద్ధికి పాటుపడున్న వ్యక్తిగా పోషెట్టిని మా ఆలయానికి ముఖ్య అతిథిగా పిలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఘన సన్మానం చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పుప్పాల శివరాజ్ తెలిపారు. పోషెట్టి మాట్లాడుతూ, 89 వ, వారానికి చేరుకోవడం ఎంతో శుభ సూచికమని జర్నలిస్ట్ కాలనీ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్,, ఎల్ టి కుమార్, కొక్కెర భూమన్న, పృథ్వి, జీవన్, ఎర్ర భూమయ్య, మద్దూరి గణేష్, గడ్డం శంకర్, సాయన్న, వంశీ కృష్ణ, సురేష్, గోపి, గోవర్ధన్ రెడ్డి, టోనా అమ్మా, స్వరూప, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెం ట్రాం రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగం శంకరయ్య, గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజార్ ఖాద్రి, ఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, పోసానిపల్లి లింగం , వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజ్జన మహేందర్ తదితరులు ఉన్నారు.

## 15వసారి రక్తదానం చేసిన హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండర్



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండర్, ఆర్మూర్ బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్ పటేల్ అన్నారు. ఆయన గత 56 సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారికి తన వంతు రక్తదానం చేస్తున్నారు. హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ స్థాపించి అత్యవసర పరిస్థితులలో ఉన్న వారికి రక్తదానం చేస్తూ, వారు వారి గ్రూప్ సభ్యులు. శనివారం రోజు ఆయన 15వసారి రక్తదానం చేసినట్లు తెలిపారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి సూపర్ బజార్ ఏరియాలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ధన్ సింగ్ అధ్యక్షతన బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటలు, పాటల పోటీల కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గెలుపొందిన విజేతలను ఘనంగా సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, పట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలత, ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి, ప్రధాన కార్యదర్శి స్వప్న, మాజీ పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్, సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్ మహిళా నాయకురాలు పద్మ, రజిని, అనూష స్వాతి, నాయకులు మోత్కూరు దేవేందర్, ఉర్సు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షులు నవీన్ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ 15 లక్షల నిధులతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఇందల్వాయి గ్రామానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ సంతోష్ రెడ్డి, మోత్కూరి నవీన్ గౌడ్ ఉన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యమని మండల శాఖ అధ్యక్షులు మోత్కూర్ నవీన్ గౌడ్ తెలిపారు. రాబోయే రోజులలో ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఈర్ల సాహెందర్ గ్రామ విడీసీ అధ్యక్షులు జితేందర్, మాజీ ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి భరత్, బైరి రవి,ఎరుకల ప్రసాద్, మాదరి గంగారం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారీగా నిషేధిత డ్రగ్స్ పట్టివేత..

▶ **ఎక్సైజ్ సీఐ స్వప్నకు అభినందన..**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** అక్రమంగా రవాణా చేస్తున్న 250 గ్రాముల నిషేధిత డ్రగ్స్ (అల్ప్రాజో లం)ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ అధికారులు పట్టు కున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్ప్రాజోలం తరలిస్తున్నట్లుగా సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి.. కామా రెడ్డికి చెందిన మధుసూదన్ చారి, తాండూరు మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన భూమా విఠల్ గౌడ్, గుండారం వెంకగౌడ్ను అదుపులోకి తీసుకున్నారు. వీరు ముగ్గురు సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన సురేశ్ గౌడ్ వద్ద అల్ప్రాజోలం కొనుగోలు చేశారు. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. ముగ్గురితో పాటు విక్రయదారుడు సురేశ్ గౌడ ను కూడా కేసు నమోదు చేశామని, ఓ బైక్ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రెండు రోజులపాటు చాకచక్యంగా కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన ఎక్సైజ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్నను ఎక్సైజ్ ఉన్నత అధికారులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సీఐ స్వప్న, ఎస్సైలు రాంకుమార్, విక్రమ్ కుమార్, సిబ్బంది హమీద్, విష్ణు, అవినాష్, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి..

▶ **ఎస్టీయుటిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం.....**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఎస్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షుడు జై హనుమంత్ రెడ్డి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా దేవనపల్లి జడ్పీహె చ్ఎస్ పాఠశాలలో జిల్లా కార్యవర్గ సమావేశం, మహిళా దినోత్సవం కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు మహిళలు ఆర్థికంగా రాజ కీయంగా సామాజికపరంగా సంస్కృతి పరంగా అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వాన్ని వెంటనే పిఆర్సి ప్రకటించాలని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ప్రధాన కార్యదర్శి కే రాములు మాట్లాడుతూ ఓపిఎస్ పునరుద్ధరించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గంలో ముఖ్యఅతిథిగా ఎస్ రాములు పాల్గొని మాట్లాడారు రాజేందర్, సయ్యద్ కలిముద్దీన్ ,పంపరి శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో 20 మంది మహిళ లకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు వి అనిత ఏ మానస పర్వీన్ వీణా దేవి షాహిద్ బేగం, హలీమా మజ్విన్ బి రజిత, ఏ కవిత ఇప్రతభాషం భార్గవి, ప్రమీల ,సునీత లను కూడా సన్మానం చేశారు.

# లోకాదాలత్ లో 1631 కేసులు పరిష్కారం



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కోర్ట్ లో నిర్వహించిన లోకాదాలత్ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .రాజిపడ దగ్గ కేసులు రజిచేసుకుందుకు మంచి అవకాశం. ప్రతి మూడు నెలలకి ఒకసారి నిర్వహించే లోక్ అదాలత్ లో రాజిపాదగ్గ కేసులు అనగా అన్నదమ్ముల మధ్య తాగదాలు చెక్ బౌన్స్ కేసులు మోటార్ వెకిల్ ప్రమాదము కేసులు కుటుంబ తాగాదా కేసులు భార్యభర్తల కేసులు ఇలాంటి వన్ని కేసులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగకుండా రెండువర్గాలు కూర్చుని మాట్లాడు కుని కేసులను తొలిగించుకునే అవకాశం జాతీయ న్యాయసేవ చట్టం 1987తీసుక రావడం జారిగి నది ఎందుకంటే న్యాయమూర్థుల సంఖ్య తక్కువగా ఉండడము కేసులసంఖ్య పెరిగి పోవడము జరుగుతుంది వేసిన కేసులకు సత్వారా న్యాయము జరగ పోతుంది కాబట్టి ఇ లోకాదాలత్ ద్వారా రాజి దదగ్గ కేసులు రాజిపడేలా అవకాశం కల్పించారు. కాబట్టి కోర్టు లకు పనిభారము తగ్గుతుంది. అలాగే చిన్న కేసులకి ఎల్లతరబడి కోర్ట్ చుట్టూ తిరుగకుండా ఉంటుంది అనే ఉద్దేశముతో లోకాదాలత్ పెట్టడము జరిగిందన్నారు. ఈ కార్యక్రమం. జిల్లా అదన పు న్యాయమూర్తి చంద్రకిశోర్ జిల్లా న్యాయసేవ సెక్రటరీ న్యాయమూర్తి డి బి షేతల్.. సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు జూనియార్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శ్రీకాంత్. జిల్లా sp నారాయణ రెడ్డి.బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, పిపి లు అన్వేషింగ్ సమీన బేగం, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ కే ఆదర్శంగా సీఐ గడ్డం మల్లేష్ సేవలు..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (ఫిక్కి) ప్రత్యేక జ్యూరీ అవార్డు ను తెలంగాణ రాష్ట్రం నుండి అందుకున్న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో సీఐ గా నిధులు నిర్వహిస్తున్న గడ్డం మల్లేష్ ను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ కే సిఐ మల్లేష్ సేవలు ఆదర్శంగా నిలిచాయని,క్రైమ్ ఫ్రీ ఇండియా ఛానల్ ద్వారా సైబర్ నేరాలకు గురికాకుండా అవగాహన, నూతన చట్టాలను గురించి వివరిస్తూ ఎంతో విలువైన సమాచారాన్ని సమాజానికి అం దజేయడం జరిగిందని అన్నారు.మరిన్ని ఉన్నత అవార్డులు భవిష్యత్తులో ఉండాలని ఆకాంక్షించారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. బార్ అధ్యక్షులు అశోకుమార్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల లో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులతో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ న్యాయమూర్తి డి బి షేతల్ పాలుగొని మహిళా న్యాయవాదుతో కల్సి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్నిరంగాలలో ముందుండాలి. అదేవిదంగా పూర్వకాలము లాక కాకుండా అన్నివిధాలుగా అన్నిపనులు చేసుకుంటేనే వారి కుటుంబం ఆర్థికంగా బలపడుతుంది మహిళలు అనేక రంగాలలో అనగా కుటుంబము బాధ్యతనుండి మొదలుకొని దేశాన్ని నడిపే నాయకుల వరకు ఎదుగాలి అన్నారు. చిన్నవిషాయాలకు తప్పులు వెతుకకుండా సమస్య రష్యాంగా ముందుకు సాగితేనే మహిళాలు అభివృధిలో ముందుకు పోతారని అందుకే ప్రతి మహిళా అన్నిరంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి ch వెంకటేష్, న్యాయవా దులు యాదవ రెడ్డి గోవర్ధన్ రెడ్డి శంకరయ్య మాధవరెడ్డి బస్వారాజ్ బాలయ్య మోహన్ రాథోడ్ రాజు మహిళా న్యాయవాదులు వసుందర పద్మాలత జేయలతరెడ్డి జయలత శ్రీలత సుమలత పూజ ప్రజ్ఞ మరియు బార్ న్యాయవాదులు పాల్గొన్నారు.




# కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

▶ **ఆశా కార్మికులకు చీరల బహుకరణ**

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డీఎంఎచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, ప్రముఖ సామాజిక, పౌల్ట్రీ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకట్రావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. డాక్టర్లు శ్వేత, ప్రవీణ, స్వప్న కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యా రు. ఈ కార్యక్రమానికి కమ్మ మహిళా సేవా సమితి సభ్యురాలు అంజలి అధ్యక్షత వహించారు.

**రాణి రుద్రమదేవి పోరాటం - దేశానికి గర్వకారణం**

ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, భారతదేశం మహిళా సాధికారతలో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. 1200 సం వత్సరాల కిందటే రాణి రుద్రమదేవి వీరోచితంగా పోరాడి, మహిళల ధైర్యసాహసాలకు నిలువెత్తు సా క్ష్యంగా నిలిచారని అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా ముందుకు సాగాలని, ఆశా కార్మికులు కోవిడ్ సమయంలో అందించిన సేవలు చిరస్మరణీ యమని కొనియాడారు. "కమ్మ మహిళా సేవా సమితి"




ఆశా వర్కర్లకు చీరలు బహుకరించడం అభినందనీ యమని పేర్కొన్నారు.

**సమాజ సేవ కోసమే మా ఈ సంఘాలు**

పాతూరి వెంకట్రావు మాట్లాడుతూ....సమాజానికి సేవ చేయడమే తమ లక్ష్యమని, గతంలో మున్సిపల్ కార్మికులకు, ఇప్పుడు ఆశాలకు సహాయాన్ని అం దించడమంటే శ్రమ జీవులను గౌరవించడమే అని వివరించారు. ఆశాలకు తగిన పారితోషికం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**"మహిళా హక్కుల పోరాటం ఎప్పటికీ కొనసాగాలి"**

కార్మిక నేత పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ... 1907లో న్యూయార్క్‌లో మహిళలు తమ హక్కుల కోసం పోరాడగా, 1917లో రష్యా, యూరప్ దేశాల్లో ఉద్యమాలు జరగ్గా, 1975లో ఐక్యరాజ్య సమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినో త్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. తెలంగా ణలో చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి అనేక మంది మహిళా వీరులు పోరాడారని, వారి స్ఫూర్తితో నేటి మహిళలు కూడా హక్కుల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చా రు.అనంతరం ఆశా వర్కర్లకు చీరలు బహుకరించి, అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు పాతూరి హైమావతి, పినపాక మంగాదేవి, పాతూరి ఇంద్రాదేవి, నువ్వుల రమాదేవి, అంజలి, పాతూరి అనురాధ, స్వప్న, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్ శ్వేత, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ స్వప్న, కమ్మ సేవా సమితి నాయకులు జొన్నలగడ్డ శ్రీను, శేషు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక సన్మానం

▶ **మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్**




**చట్టం నసురుల్లాబాద్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లా బాద్ మండల కేంద్రంలో, ఉమ్మడి మండల మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు, విలేజ్ కమిటీ చైర్మన్ కంది మల్లేష్, నసురుల్లాబాద్ ఎస్సై లావణ్య, మహిళా పోలీస్ సిబ్బందికి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి, మండల పరిధిలోని వివిధ శాఖలో పనిచేస్తు న్న మహిళలకు సుమారు 40 మందికి, శాలువా పూలమాలతో ప్రత్యేక సన్మానం నిర్వహించారు. అనంతరం సుమారు 100 మందికి భోజనాలు ఏర్పాటు చేసి, మహిళలకు మహిళా దినోత్సవ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్ర మంలో వివిధ శాఖలకు సంబంధించిన మహిళ మహిళలు, అంగన్వాడి టీచర్స్ , మహిళా సంఘం అధ్యక్షురాలు ద్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొ న్నారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కందేశ్ మాట్లాడుతూ, ఒకప్పుడు మహిళలు అంటే వేరే ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అలాగే మహిళలకు గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు, అనంతరం మహిళలకు మహిళ దినోత్సవ సందర్భంగా మాజీ ఎంపిటిసి, విలేజ్ కమిటీ చైర్మన్ కందిమల్లేష్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లావణ్య, ఐసి డిఎస్ సూపర్వైజర్ వాణి, మండల వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమదేవి స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలి



**మాజీ కేశంపేట్ జడ్పీటీసీ తాండ్ర విశాల**

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** "మహిళా శక్తే భవి ష్యత్తు... గౌరవించుదాం - సాధికారత పెంపొం దించుదాం." అనే నినాదంతో బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ ఆదేశాల మేరకు, షాద్‌నగర్ అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ, మహిళలకు సన్మానం చేయడం ద్వారా వారి కృషిని గుర్తించా రు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మహిళలకు ధైర్యమే విజయానికి మార్గం.**

తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలు ఎక్కడైనా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుం డా సమాజంలో గౌరవంగా ముందుకు సాగాలని సూచించారు. "1200 సంవత్సరాల క్రితమే రాణి రుద్రమదేవి శౌర్యంతో పోరాడి నిలిచిన వీరనారి. అలాంటి స్ఫూర్తిదాయకమైన చరిత్ర ఉన్న మన దేశానికి మహిళా సాధికారత కొత్త విషయం కాదు" అని అన్నారు.

**మహిళా సంక్షేమం – బీసీ సేన ప్రధాన లక్ష్యం**

బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ మాట్లాడు తూ...నగర పరిశుభ్రత, ఆరోగ్య రక్షణలో మహిళా కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారిని గౌ రవించడం మన బాధ్యత" అని అన్నారు. మున్సిప ల్ కార్మికులకు చీరలు పంపిణీ చేయడం ద్వారా సమాజ సేవలో ఉన్న మహిళా కార్మికుల కృషిని గుర్తించామని తెలిపారు.

**మహిళా సాధికారత మాటల్లో కాదు – కార్యాల్లో చూపుదాం.**

సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి మాట్లా డుతూ...మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది కేవలం నినాదాలు మాత్రమే కాకుండా, నిజమైన సాధి కారత కోసం చర్యలు తీసుకునే సమయం అని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, సమాన హక్కుల కోసం మరిన్ని ప్రత్యేక కార్యక్ర మాలు చేపట్టాలని, బీసీ సేన తరపున దేశంలోని ప్రతి మహిళా శక్తికి హృదయ పూర్వక వందనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సౌజన్య, ఉపాధ్యక్షురాలు చాకలి ఉమా, ప్రచార కార్యదర్శి చెరుకు మమత, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షుడు తం గిడిపల్లి శంకర్, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షుడు శివ ముదిరాజ్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్, అసెంబ్లీ కన్వీనర్ పసుపుల సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, చెన బాల్రాజ్, నరేందర్, శివ, బాస రాజేందర్, పాలాభి అంజనేయులు, భువనగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభు త్వ ఆసుపత్రిలో శనివారం మహిళ వైద్యులు డాక్టర్ సుబంగి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో ఏఎన్ఎంలో తదితరులు ఆసుపత్రి ప్రాంగణంలో కేక కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నా రు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు ఎంతో పురోగమిస్తున్నారని ,వారు పేర్కొన్నారు. కుటుంబ పోషణ దేశ అభివృద్ధిలో మహిళలు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని కొనియాడారు. మహిళ వైద్యులు, సిబ్బంది మురళి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు



**చట్టం న్యూస్ జహీరాబాద్ :** పట్టణంలోని ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ తరపున మహిళా దినోత్సవ వేడుకలు ఉత్సాహం గా జరిగాయి. ఈ వేడుకలను నామా సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించా రు. ఈ సందర్భంగా నామ స్రవంతి రవి కిరణ్ దంపతులు కేక్ కట్ చేసి, మహిళల నాయకులకు సన్మానించి జ్ఞాపికలను అందజేసి మహిళా దినో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ రవి కిరణ్ మాట్లాడుతూ మహిళల హక్కులు, స్త్రీ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు గురించి ప్రస్తావించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మహిళల కోసం అమలు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, న్యూట్రిషన్ కిట్లు, సున్నా వడ్డీకే రుణాలు వంటి పథకాల గురించి వివరించారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన మహాలక్ష్మి, గృహజ్యోతి, సున్నా వడ్డీకే రుణాలు, విద్యార్థినులకు స్కూటీలు వంటి వాగ్దానాలను ప్రతిఒక్క మహిళకు న్యాయంగా అందించాలని వారు కోరారు.

# వాహనాల తనిఖీలో గంజాయి లభ్యం




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజ కవర్గం మేట్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి వేంపేట ఎస్ఆర్ గార్డెన్స్ ముందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఒక మోటార్ సైకిల్ పై రాగా వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించగా వారిని విచారించగా వారు ఒకరి పేరు సునావత్ సాయి నాయక్ 30 సంవత్సరాలు గ్రామం ఎర్ర పూర్ తండా ఇబ్రహీంపట్నం మండలం రెండవ వ్యక్తి అజ్మీర శ్రీనివాస్ నాయక్ 20 సంవత్సరాలు సత్తెనపల్లి గ్రామం నిర్మల్ జిల్లా వీరిద్దరూ కలిసి నిర్మల్ జిల్లాలోని కొమ్మ గూడెం వద్ద చౌహాన్ రమేష్ నాయక్ వద్ద 3000రూపాయలు పెట్టి గంజాయి కొనుక్కొని మేట్ పల్లి లో వాటిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఎక్కువ ధరకు అమ్ముకుందామనుకొని వచ్చుచుండగా మీరు పట్టుకున్నారని తెలుపగా వెంటనే వారిని అదుపులోకి తీసుకోని గంజాయిని మోటార్ బైక్ ను వారి వద్దనున్న సెల్ ఫోన్లు ఈ సాక్షి ద్వారా వీడియోగ్రాఫి తీసి పంచుల సమక్షంలో స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయగా మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి వారిని తదుపరి చర్య నిమిత్తం రిమాండ్ కు తరలించబడును పరారిలో ఉన్న చౌహాన్ రమేష్ ను త్వరలోనే పట్టుకొని తగు చర్య తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# బుద్ధుల బిక్షపతి మమత దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ

**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్, ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ శివ్వంపేట మండల ప్రచార కార్యదర్శి, శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన బుద్ధుల బి క్షపతి మమత దంపతులకు పార్టీలకతీతంగా వివిధ పార్టీ నాయకులు ఆయన అభిమానులు శనివారం నాడు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మాజీ జెడ్పీటీసీ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మండల పరిషత్తు మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, వేణుగోపాలస్వామి దేవస్థానం గోశాల నిర్వాహ కులు ప్రముఖ వ్యాపారవేత్త చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తాతో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బుద్ధుల బిక్షపతి, మమత, దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చట్టం, శంషాబాద్ :** మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామ 16వ వార్డు అధ్యక్షులు నీరటి నర్సింహ, మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో పార్టీ బలోపేతం పార్టీ కా ర్యాచరణ పై పలు అంశాలపై రానున్న ఎన్నికలపై స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి చర్చించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామంలో కలిసికట్టుగా అందరూ పార్టీకి పనిచేయాలని పాత కొత్త అనే నాయకులు తేడా లేకుండా ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, చిన్న పెద్ద తేడా లేకుండా కలిసికట్టుగా కలిసి నడవాలని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ అమలు చే స్తున్న పథకాలు ప్రతి గడపకు చేరేలా పార్టీ నాయకులు కృషి చేయాలని అన్నారు. అనంతరం గ్రామ అధ్యక్షుడు నర్సింహ్మ అధ్యక్షత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కొంతమంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన వారిలో నీరటి నర్సింహ్మ, మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్, సుందర్, శేఖర్ గుప్తా, ప్రవీణ్ కుమార్, సి రాజేష్, పత్తి నర్సింగరావు, గంధం శ్రీశైలం, జి రవీందర్, అల్వాల అంజయ్య, సత్తయ్య, యాదవ్, షాబుద్దీన్, అన్వర్, శివకుమార్, మహిపాల్, ఈశ్వర్ గౌడ్,దుద్దు సత్తయ్య,రాంచంద్రయ్య,భిక్షాపాతీ,పవన్, పీటర్, తామస్, దాని, కృష్ణ, దాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ యాదవ్, పూర్ణచందర్, శ్రీను యాదవ్, దేవదాస్, సుబ్బారె డ్డి, సురేష్, జొన్న, తేజ, శ్రీకాంత్, విజయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీరస్తు...శుభమస్తు... ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- సెయింట్ జూడ్స్ పాఠశాలలో నిర్వహణ
- ఉత్సాహంగా పాల్గొన్న నారీమణులు
- విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో కేక్ కట్ చేసిన ప్రిన్సిపాల్
- వనితలకు క్రీడా పోటీలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యం
- ఆనందోత్సవంగా గడిపిన మహిళలు విద్యార్థులు
- మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- మహిళలు అత్యంత శక్తివంతులు
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి




**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** స్త్రీరస్తు శుభమస్తు అంటూ సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాంతి జ్యోతి, శీలా స్నేహలత రిటైర్డ్ టీచర్ సెయింట్ జూడ్స్ హై స్కూల్ వారు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల విద్యార్థిని విద్యార్థుల మరియు తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా నారీమణులకు పాఠశాల ఆవరణంలో పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఆనందహేళలో గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాల్యంలో బాలబాలికలకు ఎదురైన ఇబ్బందులను ఒడిదుడుకులను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొరాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు జీవితంలో ఎదురయ్యే సమస్యలను దీటుగా ఎదుర్కొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులై ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి ఆశించిన లక్ష్యాలను సాధించాలని ఉషారాణి అన్నారు. మహిళలకు అన్ని విధాలుగా సమాజంలో పురుషులకు సమానంగా స్త్రీలు పోటీపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉషారాణి సూచించారు. ఇప్పుడున్న సమాజంలో ప్రపంచంలో సగభాగానికి పైన మహిళలే ఉన్నారని ఎన్నో రంగాలలో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యంతో ముందుకెళ్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని ఉషారాణి తెలిపారు. మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ముందుకెళ్లాలని గతంలో మహిళలు చదువుకు ఆదరణకు దూరంగా ఉండేవారు కాలం మారినకొద్దీ పురుషులతో సమానంగా పోటీపడి ప్రతి రంగంలో ముందు ఉండాలన్నారు. సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మగవాళ్ళకి దీటుగా అన్ని రంగాలలో రాణించాలని కోరుతున్నాను అన్నారు. మహిళలు గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు మహిళలు మరిన్ని పదవులు ఆశించాలని కోరారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో.. అక్కడ దేవతలు కొలువై ఉంటారని ఎక్కడ స్త్రీలు గౌరవింపబడరో అక్కడ సత్కర్మలకు విలువ ఉండదని ఆమె గుర్తు చేశారు. అనంతరం పాఠశాలలో మహిళలకు నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన మహిళా మణులకు బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 55వ వార్షిక వేడుకలు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** పారుపల్లి వీధి సిద్దిపేట లో శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యములో ఆలయ 55 వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుటకు పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేసి. మొదటి రోజు శనివారము సాయంత్రం అంకురార్పణ పూజలు నిర్వహించారు, ఆదివారము రోజు ఉదయం 8 గంటల నుండి స్వామి వారికి 108 కళాశాలలో అభిషేకము తదుపరి మూల మంత్ర హవనం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ సాయంత్రం 6 గంటలకు నిత్య హోమము శ్రీ భూ నీళా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్ల ఎదురుకోల్లు, సోమవారం ఉదయం 8 గంటలకు లక్ష్మీ హవనం మధ్యాహ్నం శ్రీ భూ నీళా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము తదుపరి అన్నప్రసాద వితరణ సాయంత్రం 6 గంటలకు నిత్య హవనం లక్ష్మీ పూజ (కుంకుమ పూజ), మంగళవారము రోజున ఉదయం 8 గంటలకు లక్ష్మీ నారసింహ హవనం హవనం, మహా పూర్ణాహుతి, కలశ ప్రోక్షణ తదుపరి అన్నప్రసాద వితరణ సాయంత్రం 5 గంటల నుండి సిద్దిపేట పట్టణ ప్రధాన దారుల గుండా శ్రీ భూ నీళా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం, బుధవారము ఐదవ రోజు చివరి రోజు రాత్రి 7 గంటలకు స్వామి వారికి ఏకాంత సేవలు నిర్వహించి బ్రహ్మోత్సవాములు ముగించబడుతాయి. కావున భక్తులు ఈ దైవ కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో హాజరు అయ్యి శ్రీ భూ నీళా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్ల ఆశీస్సులు పొందగలరు అని ఆలయ మరియు శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి కమిటీ, సభ్యులు భక్తిపూర్వకంగా తెలియజేశారు.

## ఎన్టీపిసిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చట్టం రామగుండం:** ఎన్టీపిసి రామగుండం, తెలంగాణా వారు EDC మిలీనియం హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సాంప్రదాయ దీపం వెలిగించే కార్యక్రమంతో ప్రారంభమైంది, తర్వాత ఎన్టీపిసి గీత్, ప్రత్యేక కేక్ కటింగ్ వేడుకతో ఆత్మీయమైన ప్రదర్శన జరిగింది. డా. అర్చన జమ్వాల్ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఒక తెలివైన ప్రదర్శనను అందించారు. ఈ వేడుకలో మహిళా ఉద్యోగులు తమ సమస్యలను తెలియజేయడానికి, చందన్ కుమార్ సమంత, ఈడి (ఆర్ అండ్ టి)తో నేరుగా నిమగ్నమయ్యే అవకాశం ఉన్న ఇంటరాక్టివ్ సెషన్‌ను కలిగి ఉంది. అతను మహిళా శ్రామిక శక్తి యొక్క అంకితభావం,కృషిని ప్రశంసించారు, ప్రతి ఒక్కరూ శ్రేష్ఠత కోసం ప్రయత్నించమని ప్రోత్సహిస్తున్నారు. సమంతా ఉద్యోగుల భద్రతకు ఎన్టీపిసి యొక్క నిబద్ధతను, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడానికి అమలు చేయబడిన వివిధ చర్యలను కూడా నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీలు సహా ఎన్టీపిసి (ఆర్ అండ్ టి)లో మొత్తం 51 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్య హాజరీలలో ఏ కే త్రిపాఠి, జీఎం (ఓఅండ్ఎం) రామగుండం, ఏఆర్ దాష్, జీఎం (ఓ అండ్ ఎం) తెలంగాణ, హెచ్ ఓ హెచ్ ఆర్, అలాగే సీనియర్ హెచఆర్ అధికారులు, ఇతర విశిష్ట అతిథులు ఉన్నారు.

## ఏఐ తో స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**చట్టం రామగుండం :** కృత్రిమ మేధస్సు (ఏఐ) సాయంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు "స్కిల్ డెవలప్‌మెంట్" లో శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ బోధనా సామర్థ్యాలను మరింత పెంపొందించుకునేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో కోణం ఫౌండేషన్ నిర్వాహకులు సందీప్ కుమార్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అన్ని రంగాల్లో ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా "ఏఐ సిటీ"ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీని కూడా ప్రారంభించబోతున్నారు. నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏఐ సాయంతో ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ లో శిక్షణ ఇస్తున్న ఫౌండేషన్ సేవలను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ ఫౌండేషన్ సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడిన సందీప్ కుమార్.. పుట్టిన ఊరిని మర్చిపోకుండా ఫౌండేషన్ తరపున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో కిరణ్ ఉరివేసుకొని ఆత్మహత్య



**చట్టం న్యూస్ కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్‌పల్లి మండలం రామచంద్రంపేట గ్రామానికి చెందిన లక్కినపల్లి కిరణ్ తండ్రి లింబాద్రి 37 సంవత్సరాలు బెస్త గ్రామం రామచంద్రంపేట తన గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం నిశ్చయమై రేపు పెళ్లి ఉండగా తనకు గల అనారోగ్య సమస్యల కారణంగా పెళ్లి తర్వాత గొడవలు జరిగి సమస్యలు వస్తాయేమోనని పెళ్లి ఇష్టం లేక నిన్న రాత్రి తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో తనకు తానుగా ఉరి వేసుకొని చనిపోయాడు మృతుని తల్లి లక్కినపల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు మేట్ పల్లి పోలీసులు పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రథమ కార్యవర్గ సమావేశం స్థానిక పి. ఎస్ డబ్ల్యూ. ఏ భవన్ లో ఎస్ టి యు టి ఎస్ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు పట్నం భూపాల్ అధ్యక్షతన సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మట్టపల్లి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దుల రవీందర్ రెడ్డి, ఖాతా యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి రేకులపల్లి లింగారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్ మాట్లాడుతూ ఈరోజు మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ ఇంకా కొన్ని పెండింగ్ బిల్లులు ఆలస్యం అవుతుండడం ఉపాధ్యాయులకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవడానికి కారణం అవుతుందని తక్షణమే పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తూ పెండింగ్ లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ఉద్యోగ సంఘాలతో సమావేశమై ఏప్రిల్ తర్వాత పీఆర్సీని ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేసిన సందర్భంగా పురస్కరించుకొని పి ఆర్ సి ని ఏప్రిల్ మాసం నుండి వచ్చే విధంగా చర్యలు తీసుకొని ఆర్థిక నష్ట నివారణకు కృషి చేస్తారని ముఖ్యమంత్రి మీద గౌరవం ఉందని అన్నారు. సిపిఎస్ తొలగిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినందున సిపిఎస్ తొలగింపునకు చర్యలు తీసుకొని ఉద్యోగులకు ఇబ్బందిగా మారినటువంటి ఈ అంశం నుంచి విముక్తి కల్పించి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. వేసవికాలం వస్తునందున పదోన్నతులు కల్పించి బదిలీలు చేపట్టి నూతన నియామకాలు జూన్ మాసం లోపు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. 317 జీ.వో. స్పౌజ్ సమస్యలు పరిష్కరించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరి ఉపాధ్యాయులను కూడా స్థానిక జిల్లాలకు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. విద్యా పరిరక్షణ సిఫారసుల కమిటీ కన్వీనర్ లింగ శ్రీనివాస్, రాష్ట్ర ప్రచురణాల కమిటీ కోకన్వీనర్ ఆర్ భూపాల్, రాష్ట్ర క్రీడల కమిటీ కోకన్వీనర్ కలకుంట రాములు, సాహిత్య కార్యక్రమాల కమిటీ ఉండ్రాళ్ళ రాజేశం, సీనియర్ నాయకులు బిక్షపతి, భాస్కర్, శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి చీరలు పంపిణీ

- మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం
- మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో నీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నర్సాపూర్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ మహిళా సిబ్బందికి మరియు సిఐ లకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ గోద రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు ముదిరాజు, మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, మాజీ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, ఉపాధ్యక్షులు నాగేష్ గౌడ్, శివంపేట్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, కంది ప్రభాకర్, లక్ష్మణ్, బిజెపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌంట్ ఎలీ పబ్లిక్ స్కూల్ కార్నివాల్ ఫెస్టివల్



**చట్టం, హయత్ నగర్:** హయత్ నగర్ లోని మౌంట్ ఎలీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం శనివారం సాయంత్రం కార్నివాల్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, సిఐ పల్స నాగరాజు గౌడ్, ఎస్సై వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్నివాల్ లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. అలాగే విద్యార్థులు గేమ్స్, పాటలు, డాన్సులు, కరాటే, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని సరదాగా గడిపారు. డాన్స్ ఫ్లోర్ పై చిన్నారులు డీజే పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులు ఫుడ్ స్టాళ్లు అన్ని తిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో చదువుతో పాటు సృజనాత్మక శక్తి పెంపొందిస్తుంది అన్నారు. ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ కుచారం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఈ కార్నివాల్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్నివాల్ ఫెస్టివల్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జి పి లో మహిళలకు ఘన సన్మానం



చట్టం బిచ్కుంద : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నాడు పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా అంగన్వాడి టీచర్లకు ఆశా వర్కర్లకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు మహిళా సిబ్బందిని శాలువతో సన్మానించారు సెక్రెటరీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** మహిళా దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ పార్టీ మండల అధ్యక్షులు సున్నం సాయిలు ఆధ్వర్యంలో నసురుల్లాబాద్ ఎస్సై లావణ్య, మహిళ పోలీస్ సిబ్బందికి మహిళా దినోత్సవ సందర్భంగా శాలువా పూలమాలతో ప్రత్యేక సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ మహిళా ఎస్సైగా నసురుల్లాబాద్ మండలానికి మహిళా ఎస్సైగా, లావణ్య, శాంతి భద్రత పట్ల, ప్రత్యేక శ్రద్ధతో, రాణిస్తున్నారని తెలిపారు, ఈరోజు లో, మహిళలు, ఎంతో ఉన్నంత శిఖరాలకు చేరి, డెంట్లో కూడా తగ్గేది లేదని నిరూపిస్తున్నారు, అది తెలిపారు, మహిళా దినోత్సవ సందర్భంగా, ఎస్సై లావణ్య కు, మహిళ పోలీస్ సిబ్బందికి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మండల ఉపాధ్యక్షులు, శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు యాదగిరి గౌడ్, నాయకులు అరిగే నారాయణ, డాక్టర్ రవి, కటికె హనుమాన్లు, బిజెపి మండల వివిధ గ్రామాల నాయకులు పాల్గొని మహిళ అధికారులకు మహిళా దినోత్సవ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీవాణి స్కూల్లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల కోసం ప్రత్యేక ఏర్పాటుచేసిన దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళ కష్టాలు గుర్తింపుగా ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించుకుంటారు. ఎంతో మంది మహిళలు తమ హక్కుల కోసం పోరాటం చేశారు పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. స్థానిక సిద్దిపేట పట్టణం భారత్ నగర్ లోని శ్రీవాణి స్కూల్లో శనివారం రోజున మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయురాలు ఉపన్యాసాలతో, మహిళ హక్కుల గురించి తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉద్దేశం ముఖ్యంగా లింగ సమానత్వం మగవారికి ఎక్కువ జీతం ఎక్కువ విలువ ఎలా ఇస్తారో మహిళలు కూడా ఎలాంటి పక్షపాతం లేకుండా వారు సమానంగా జీతాన్ని, ఇవ్వాలన్నది దీని ప్రధాన ఉద్దేశం ప్రపంచంలో మహిళ పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే ఈ ప్రత్యేక దినోత్సవ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం డైరెక్టర్ సి.హెచ్. సత్యం ఉపాధ్యాయురాల సమక్షంలో ఆటల పోటీలు నిర్వహించి, మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారికి మెమొంటో అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు సుజాత గుండ్ల కర్తి పంచాయతీ కార్యదర్శి మౌనిక, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కరుణ, మాజీ వార్డ్ మెంబర్ స్వరూప ఘనంగా శాలువాతో సన్మానించిన వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం సిద్ధించి దాదాపు 78 సంవత్సరాలు కావస్తున్న ఇంకను మహిళలకు రక్షణ కొరవడింది మనమంతా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న మరోసారి మనం మహిళల సాధికారత, స్వేచ్ఛ, వారి హక్కులు, రక్షణ గురించి ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే ఈనాటికి కూడా మహిళలు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ,వాయువులు పీల్చుకోలేక పోతున్నారు అనే మాట మనకు చాలా స్పష్టంగా అవుతుందని* ఎందుకంటే ఈనాటికి మహిళలు అనేక విధాలుగా గృహహింస, లైంగిక దాడులు, భ్రూణ హత్యలు, అత్యాచారాలు, పురిటిలోనే పసిపాపలను కడతేర్చడం, లింగ సమానత్వం వంటి విషయాల్లో తీవ్రస్థాయిలో అధిపత్య ధోరణి, దౌర్జన్యాలను, అమానుష ఘటనలను నిత్యం ఎదుర్కొంటుండటం, ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత దురదృష్టకరం. ముఖ్యంగా చట్ట సభల్లో మహిళల ప్రాధాన్యత 30 శాతానికి మించక పోవడం కూడా మహిళల పాలిట ఓ శాపంగా పరిణమించి వారి ప్రశ్నించే గొంతుకకు కళ్లెం వేసినట్లయింది, అయినప్పటికీ మహిళలు ఈ మధ్యకాలంలో పురుషులతో సమానంగా అన్ని రంగాలలో వందే భారత్ ఎక్స్ప్రెస్ లా దూసుకుపోతున్నారు స్త్రీలేకపోతేజనం లేదు, స్త్రీలేకపోతే గమనం లేదు, స్త్రీలేకపోతే అసలు సృష్టి లేదు కంటిపాపల కాపాడే స్త్రీమూర్తికి మహిళల హక్కులను వర్ధిల్లాలని నారీ శక్తిమణులు మహిళలకు వందనాలు,తెలుగు రాష్ట్రాల మహిళా మణులకు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ, సభ్యుడు రమేష్, ఎంఈఓ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి సేవ సదన్ యువకుల బైక్ ర్యాలీ




**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండలంలోని రేకులపల్లి గ్రామ సత్యసాయి సేవా సమితి యువకుల ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏప్రిల్ మాసంలో 5 6 7 తేదీల్లో పుట్టపర్తి యాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో యాత్ర విశిష్టతను తెలియజేస్తూ బైక్ ర్యాలీ రేకులపల్లి, దుబ్బాక, ధర్పల్లి ,వాడి ,ఓన్నజీపేట ,గ్రామాల మీదుగా సాగింది. సత్య సాయి చూపిన మార్గంలో ప్రజలు సమాజ సేవలో పాల్గొని తరించాలని యువకులు పేర్కొన్నారు.

## కామ్రేడ్ చిట్యాల రామచంద్రం మృతి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ విప్లవ వీరనారి చిట్యాల ఐలమ్మ మనమడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర నాయకులు ,బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. ఐలమ్మ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక న్యాయం కోసం రామచంద్రం పోరాడాడన్నారు. 1977 నుండి 1982 వరకు నేను అఖిల భారత యువజన సమాఖ్య వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడు రామచంద్రం జనగామ తాలూకా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఎంతో సమర్థవంతంగా నిర్వహించి గ్రామ గ్రామాన యువజన ఉద్యమాన్ని నిర్మించేందుకు ఎంతో పట్టుదలతో తీవ్రంగా కృషి చేశాడన్నారు. అనంతరం పాలకుర్తి గ్రామ సర్పంచ్ గా సుదీర్ఘకాలం పనిచేసి గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేశారన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రామచంద్రం అనారోగ్యంతో మృతి చెందడం బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలప్రజలకు తీరని లోటన్నారు .సామాజిక న్యాయ సాధన కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నారు. రామచంద్రం మృతి పట్ల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..



**చట్టం రామగుండం :** మంచిర్యాల... మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.. సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ అంజనేపుత్ర రియల్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని చున్నం బట్టి వాడలో గా సంస్థ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మగా, ఆలిగా,ఆలిగా పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై, ఈసృష్టికి మూలమై, మానవుడి మనుగడకు ప్రాణమై, అన్నిట్ల సగభాగమై, ఆదేరువై, ఆధరణై, అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమ లో అంజనీ పుత్ర సంస్థడైరెక్టర్ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

@ChattamTV
ఆదివారం
09.03.2025

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ప్రతి వ్యక్తి తో దేశభక్తి నిర్మాణం



**చట్టం, కోరుట్ల :** ప్రతి వ్యక్తి తో దేశభక్తి నిర్మాణం చేయడమే సమతా సైనిక్ దళ్ లక్ష్యం అని సమతా సైనిక్ దళ్ జిల్లా జగిత్యాల అధ్యక్షుడు కాయితి శంకర్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని రారాజు ఫంక్షన్ హాల్ లో రెండు రోజులు జరిగే సమతా సైనిక దళ్ శిక్షణ తరగతులను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువకులు చెడు వ్యసనాల కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువకులకు శారీరక మానసిక సైద్ధాంతిక దేహదారుఢ్య శిక్షణను ఇచ్చి దేశ భక్తులను తయారు చేయడానికి సమతా సైనిక్ దళ్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ రక్షణకు మహనీయుల ఆశయాల సాధనకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని ఈ శిక్షణను యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఎస్.ఎస్.డి. రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాలె, సంజయ్ భోరే, నారాయణ వాగ్మారే, కైలాస జ్యోతి, సంతోష్ పూలే నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దొనకంటి లింగన్న మాల, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు దాస్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్, దేవయ్య, నరేష్, గంగారెడ్డి, ఉయ్యాల శోభన్, వివిధ మండలాల నుంచి వచ్చిన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలి



**చట్టం రామగుండం:** నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వెల్ దుర్గం నగేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా యైటింక్లైన్ కాలనీలో జరిగిన బొంకూరి చంద్రమౌళి-తిరుమల దంపతుల కుమారుడు విద్యాసాగర్ అఖిల ల వివాహ వేడుకలకు తమ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దంపతులిద్దరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల, దుర్గం విశ్వనాథ్, దుర్గం వసంత, మడిమడుగుల సురేష్, బీమల ఆనంద్, రాపెల్లి కుమార్, గంధం శంకర్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్, గూడూరు లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి కుప్పలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి



**చట్టం రామగుండం :** ముర్మూరు గ్రామ సమీపంలో స్టాక్ గా పోసిన మట్టి కుప్పలను అక్రమంగా తరలిస్తున్నారన్న వార్తను తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి అక్కడికి చేరుకొని దానిని పరిశీలించారు అక్రమంగా తరలిస్తున్న లారీ డ్రైవర్లను పర్మిషన్లు చూపించాల్సిందిగా కోరగా వారు కేవలం కలెక్టర్ ఇన్స్పెక్షన్ పేరుతో ఇచ్చిన పేపర్ను మాత్రమే చూపించారని వే బిల్ లేకుండా ఆర్డర్ లేకుండా అక్కడ గవర్నమెంట్ కు సంబంధించిన అధికారి లేకుండా 1,50,000 మెట్రిక్ టన్నుల మట్టిని మైనింగ్ అధికారుల అనుమతులు మరియు కలెక్టర్ ఆర్డర్స్ లేకుండా తరలిస్తున్నారని వెంటనే దీనిపై అధికారులు స్పందించి మట్టి యొక్క క్వాంటిటీ మరియు దాని యొక్క పూర్తిస్థాయి పరిమితులు అనుమతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా ప్రభుత్వ ప్రజల ఆస్తులు కాపాడాలని ఈ సందర్భంగా వారు కోరారు అలాగే సోమవారం రోజున అధికారులను కలిసి ఈ విషయం ఒక కొలిక్కి వచ్చేలా కోరుతామన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

**కార్పొరేటర్ సుజాత నాయక్**



**చట్టం, ఎల్బీనగర్ :** మహిళా దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి కార్యాలయం నందనవనంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ. ప్రపంచ మహిళా దినోత్సవం క్లారా చెట్కిన్, రోసా, ఎందరో పోరాట ఫలితమని, మహిళలకు అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, భారతదేశంలో మహిళలకు స్వతంత్రం హక్కులు, అవకాశం పూర్తిగా రాలేదని, మహిళలపై ప్రతిరోజు ఏదో ఒకచోట వివక్షత కూడిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, చిన్న పెద్ద తేడా లేకుండా మానభంగాలు జరుగుతూనే ఉన్నాయని దుయ్యబట్టారు. మహిళలకు నిజమైన దినోత్సవం వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం, రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించడం, పురుషుడితో సమానంగా అన్ని అవకాశాలు మహిళలకు కల్పిస్తేనే తప్ప వారికి స్వేచ్ఛ సమానత్వం అవకాశాలు లభించవని అన్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి మహిళా కార్మికులను చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎస్సై కిర్తీ వంశీ, శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్, ఏ ఈ, జిహెచ్ఎంసి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్

**లోక్ అదాలత్ లో 2,471 కేసుల పరిష్కారం : న్యాయమూర్తి నీలిమ**



**చట్టం, శంషాబాద్ :** చేనిక ఆవేశంతో చేసిన తప్పులతో దీర్ఘకాలం జైల్లో మగకుండా సామరస్య పూర్వకంగా కేసులు రద్దు చేసుకుంటే తమ కుటుంబాలతో హాయిగా జీవించవచ్చు అని జాతీయ లోక్ అదాలత్ రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ తెలిపారు. శనివారం రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని రాజేంద్రనగర్ కోర్టులో జాతీయ లోక్అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ ఆద్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 2,471 కేసులను పరిష్కరించారు. అనంతరం రాజీపడిన కేసులు 217, అడ్మిషన్ కేసులు 229, డంకన్ డ్రైవ్ కేసులు 1961, విద్యుత్ చౌర్యం కేసులు 61, కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 12వ అదనపు న్యాయమూర్తి రాజ్ కిరణ్, 13వ అదనపు న్యాయమూర్తి అంకిత్ సర్వ, స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్, ఏపీపీలు ప్రవీణ్ నాయక్, సంగీత, సుజన, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, లోక్అదాలత్ సభ్యులు సుదర్శన్, సుధాకర్ రెడ్డి, సుజాత, వరప్రసాద్, శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది రవీందర్, వెంకటరంగారెడ్డి, భాస్కర్, నరేష్ గౌడ్, సంబంధిత ఠాణాల ఎస్ హెచ్ ఓ లు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుమన్ టీవీ యూట్యూబర్స్ పై తిరగబడ్డ ఏజెన్సీ గిరిజన రైతులు...

**పొలంలో రైతులు బావులు తీసుకుంటే సుమన్ టీవీ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న యూట్యూబర్స్..**



**చట్టం, కొత్తగూడ :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, గంగారం మండలాలలో గత పదేళ్లపాటు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న ఇంటి ముందు మొరం బోసుకుందామనుకున్న, ఇంట్లో బాత్రూం కట్టుకోవాలన్న ఇసుక, మొరం తీసుకోవడానికి శాఖ పరమైన అనుమతులు తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండేది..... అంతేకాకుండా రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా వ్యవసాయ భూములకు కూడా సాగునీరు సేద్యం కొరకు బోర్లు వేసుకుందాం అనుకున్న శాఖ పరమైనటువంటి అనుమతులు అంత తొందరగా వచ్చేవి కాదు. సదరు రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏజెన్సీ ఆదివాసి గిరిజన రైతుల కొరకు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు కల్పించడం జరిగింది. తాజాగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ ప్రత్యేక అనుమతులలో హక్కు పత్రం ఉన్న భూముల్లో బోర్లు గానీ, అట్టి భూముల్లో బావులు తీసుకోవచ్చని, రైతులతో దరఖాస్తులు తీసుకొని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత రైతుకు అనుమతిఇవ్వడం జరుగుతుంది.. ఇదంతా బాగానే ఉంది కానీ సుమన్ టీవీ అనే ఒక ప్రమోషనల్ యూట్యూబ్ ఛానల్ తో కొత్తగూడ మండలం సాధిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెంకట్, నర్సంపేట కు చెందిన ఇమ్రాన్ లు ఈ ప్రమోషనల్ ఛానల్ తో ఏజెన్సీ లో ఎక్కడ బోర్ ఏసినా, ఎక్కడ బాయ్ తీసిన వెంటనే వెళ్లి ఆ వాహనాన్ని ఆపి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు.. బోరబండ్ల యజమానులు దగ్గర, జెసిబి యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తూ మీ బండ్లను సీజేపిస్తాం, మేము తలుచుకుంటే మీ బండ్లు నడవవు అని సంబంధిత వాహన యజమానులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు.. తాజాగా శనివారం నాడు కొత్తగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కొంత మంది గిరిజన రైతులు వారికి ఉన్నటువంటి హక్కు పత్రం ఉన్న భూముల్లో సాగు నీరు కొరకు బావి తినిపిస్తుంటే ఆ ప్రదేశానికి సుమన్ టీవీ యూట్యుబర్ర్ అని నర్సంపేటకు చెందిన ఇమ్రాన్ అనే వ్యక్తి మీకు అనుమతి ఉందా?? ఎవరి అనుమతి తీసుకున్నారు?? మీకు ఎలా అనుమతిస్తారు?? అని రైతులతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే సంబంధిత రైతు మేము ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఆదివాసి గిరిజన రైతులం, నేను గతంలో ఆరో ఎఫ్ ఆర్ చైర్మన్గా పనిచేసిన, గత 40 ఏళ్ల నుండి నేను సాగు చేసుకుంటున్న భూమిలో భావి తీసుకోవడానికి సుమన్ టీవీ వారి అనుమతి తీసుకోవాలా ?? అని సుమన్ టీవీ యూట్యూబర్ ను సంబంధిత రైతు నిలదీశాడు.. తదనంతరం సుమన్ టీవీ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి పేరుతో చెలామణి అవుతున్న కొత్తగూడ మండలం సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్ అనే యూట్యూబర్ బావిలు తీసుకుంటుంటే అవగాహన లేకుండా అడ్డంగా లోగోలు పెట్టి, రైతులతో చర్చించకుండా, వాస్త , అవాస్తవాలను తెలుసుకోకుండా, ఏజెన్సీ ఆదివాసి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ కాలం వెలదీస్తున్నాడు... ఇదిలా ఉంటే ఉమ్మడి రాష్ట్రంలోనే సుమన్ టివి అనే ఒక యూట్యూబ్ ప్రమోషనల్ ఛానల్ కేవలం ఫేస్బుక్లలో ఆదరించే వారే ఉన్నారు తప్ప, ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నమైనచోట వార్త రూపంలో ప్రదర్శించిన దాఖలాలు లేవు.. కానీ ఏజెన్సీ ప్రాంతం కొత్తగూడలో మాత్రం మెయిన్ స్ట్రీ మీడియా న్యూస్ ఛానల్ లకు పైబడి, రైతుల పై వ్యతిరేకంగా వార్తలను రాస్తూ ఏజెన్సీ రైతాంగానికి భయభ్రాంతులను గురి చేస్తూ ఒక యూట్యూబ్ ఛానల్ పేరుతో అడ్డగోలు వార్తలు రాస్తూ ఉన్న పరిస్థితి... మరి ఈ సుమన్ టీవీ ఛానల్ ఏదైనా కేబుల్లో గాని శాటిలైట్ లో గాని ఎయిర్టెల్, డిష్ టీవీ వంటి చానల్లో కూడా ఈ వార్తలు ప్రచురించబడవు... కేవలం ఒక వాట్సప్ అనే సాంకేతిక పరిజ్ఞానం అడ్డగా ఎంచుకొని తాను తీసిన వీడియోలను, తనే మార్ఫింగ్ చేసి వీడియో లను వార్తలు రూపకంగా ప్రదర్శిస్తూ నన్ను అడిగే వారు ఎవరూ లేరని ఈజీమానికి అలవాటు పరిస్థితి ఈరోజు ఏజెన్సీలో దాపరిచింది... ఈ సుమన్ టీవీ అనేది ఒక పేడ్ (డబ్బులు తీసుకునే ఛానల్) ఆర్టికల్ ప్రమోషనల్ ఛానల్ , కానీ ఏజెన్సీలో ఈ ఛానల్ పేరుతో రైతులు బోర్ వేసుకున్న, బావి తీసుకున్న వెంటనే ఈ సుమన్ టీవీ లోగో ఆ రైతు పొలంలో ప్రత్యక్షమవుతోంది.. ఏందయ్యా అంటే ఈ బోర్ బండి ఎవరిది, ఈ జెసిబి ఎవరిది ఆ ఓనర్ నెంబర్ మాకు ఇవ్వండి అని రైతులను ఇబ్బందుల గురిచేస్తున్నటువంటి పరిస్థితి ఈరోజు ఏజెన్సీలో కలకలం రేపుతుంది... డబ్బులు సంపాదించడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక యూట్యూబ్ ఛానల్ పేరుతో మీడియా ముసుగులో ఇటు రైతులను ఇబ్బందుల గురిచేస్తూ జర్నలిజం యొక్క విలువలను పూర్తిగా హననం చేస్తూ జర్నలిజం లాంటి పవిత్రమైన వృత్తికి కళంకం సృష్టిస్తున్నటువంటి ఈ చీడపురుగులపై పాలక వర్గాలు ,మేధావి వర్గాలు, ప్రజలే గుణపాటం చెప్పాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

## క్లారా జెట్కిన్ తెగువ... రోసా లగ్జెంబర్గ్ త్యాగ ఫలితమే



**చట్టం భద్రాద్రి కొత్తగూడ ప్రతినిధి :** స్థానిక మారుతి నర్సింగ్ కాలేజీ నందు మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో విద్యార్థిని చైతన్య సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షత వహించగా మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, సామాజిక కార్యకర్త సరోజిని, ట్రాంజెండర్ సనా మాలిక్, పిడబ్ల్యుసి జిల్లా నాయకురాలు గజ్జల సూర్యకాంతం, కోట నాగమణి లు మాట్లాడుతూ.... క్లారా జెట్కిన్ తెగువ. రోసా లగ్జెంబర్గ్ త్యాగ ఫలితం గానే మార్చి 8న మహిళా దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని, క్లారాకు, రోసాకు నివాళి అర్పించారు. ప్రపంచ మహిళా దినోత్సవం క్లారా చెట్కిన్, రోసాఎందరో పోరాట ఫలితమని, మహిళలకు అన్ని రంగాల సమాన అవకాశాలు కల్పించాలని, వారు చేసిన పోరాట ఫలితంగా ఈరోజు ప్రపంచం మొత్తం మహిళా దినోత్సవం నడిపించడం సంతోషకరమని, భారతదేశంలో మహిళలకు స్వతంత్రం హక్కులు అవకాశం పూర్తిగా రాలేదని, మహిళలపై ప్రతిరోజు ఏదో ఒకచోట వివక్షత కూడిన దాడులు దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, చిన్న పెద్ద తేడా లేకుండా మానభంగాలు జరుగుతూనే ఉన్నాయని దుయ్యబట్టారు. మహిళలకు నిజమైన దినోత్సవం వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం, రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించడం, పురుషుడితో సమానంగా అన్ని అవకాశాలు మహిళలకు కల్పిస్తేనే తప్ప వారికి స్వేచ్ఛ సమానత్వం అవకాశాలు లభించవని అన్నారు. అనంతరం శ్రామిక మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఆర్.జి.1 ఏరియాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చట్టం రామగుండం :** అంతర్జాతీయ వుహిళా దినోత్సవమును పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి మరియు (SEWA) రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో ఈరోజు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శ్రీమతి శారద బలరాం మరియు ఆర్జీ.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ.1 సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి డి.అనిత లలిత్ కుమార్ పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్త్రీ అంటే ఒక తల్లిగా, బిడ్డగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, వదినగా, అత్తగా, పిన్నిగా ! ఇలా.. రక రకాల పోషించుతూ.. సమన్వయముతో తనదైన శైలిలో సమయంతో పరుగులు తీస్తూ.. అందరికీ కావలసినవి సకాలంలో అందిస్తూ... అక్షయపాత్ర లా అందరికీ అన్ని అందిస్తున్న స్త్రీ కి స్త్రీమూర్తులందరికీ వందనం తెలిపారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళా కష్ట పడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని. పస్తుతం మహిళలు పురుషులకు సమానంగా అన్నీ రంగాలలో రాణిస్తున్నారని అన్నారు, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని, కలెక్టర్ లు, ఐ.పి.ఎస్, డాక్టర్ లు, లాయర్ లు గా ఎదగాలని అన్నారు. ప్రతి ఒక్క మహిళా ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని తదనుగుణంగా కష్టపది ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ప్రస్తుతం పోలీస్, బ్యాంక్స్, రైల్వే, గౌవర్నమెంట్ ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలలో చైతన్యం వచ్చిందని ముందు ముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి స్వామి, సి.ఎం.ఓ.ఐ ప్రసిడెంట్ బి.మల్లేశం, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పి.ఓ హన్మంతరావు, శ్రావణ్ కుమార్, సేవా సెక్రటరీ శ్రీమతి శిరీష చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ శ్రీమతి బీనా సింగ్, శ్రీమతి సోనాలి బైద్య, శ్రీమతి లక్ష్మీ శిరీష, కొఆర్డినేటర్లు తిరుపతి, రవి కుమార్, సేవా శిక్షకులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధగయా లోని బౌద్ధవిహార్ ను బౌద్ధులకే అప్పగించాలి



**చట్టం – నిజామాబాద్ :** బుద్ధగయా లోని బౌద్ధవిహార్ ను బౌద్ధులకే అప్పగించాలి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ధర్నా ప్రదర్శనలు నిర్వహించారు. భారతదేశంలోని 31 రాష్ట్రాల్లో 567 జిల్లాలలో బీహార్ లోని మహాబోధి బుద్ధ మహావిహారము బ్రాహ్మణుల కబంధహస్తాల నుండి విముక్తి చేయడానికి దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రపంచానికి స్వేచ్ఛ, స్వతంత్రం, సమానత్వం, శాంతి, అహింసా, ప్రేమ, కరుణలను భోదించిన సిద్ధార్థ గౌతమ బుద్ధునికి జ్ఞానోదయం అయిన స్థలంలో అశోకుడు బీహార్ లోని బుద్ధగయా లో అంతర్జాతీయ బుద్ధవిహార్ ను నెలకొల్పి భారి ఎత్తున బౌద్ధ విహార్ ను నిర్మించాడు.
ఇది అంతర్జాతీయ పర్యాటక జ్ఞాన కేంద్రం కాగా ఈ బౌద్ధ కేంద్రాన్ని బ్రాహ్మణులు ఆక్రమించి బౌద్ధ విరాసత్ ను బౌద్ధ వారసత్వాన్ని ద్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. .ఈ కార్యక్రమంలో బుద్ధి ఇంటర్నేషనల్ నెట్వర్క్, తెలంగాణ ఇన్చార్జి బి చెన్నయ్య,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై విజయ్ కుమార్,షేక్ హుస్సేన్, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర నాయకులు రాజేష్, రక్షక్ భారత్ ముక్తి మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ బిన్ జిల్లా అధ్యక్షులు మాదారపు రాములు, బామ్ సేఫ్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, రాష్ట్ర నాయకులు రాంజీ చక్రవర్తి, ఎంపీజే పట్టణ అధ్యక్షులు జహీరుద్దీన్, డాక్టర్ సజ్జాద్, సయ్యద్ రఫీ, ఎండి అన్వర్, సలీం, ఓ బి సి సంఘాల నాయకుడు రాంజీ గౌతమ్ చార్వాక్ పాల్గొన్నారు.

## ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో మహిళాధినోత్సవం



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ లోని ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో మహిళాధినోత్సవం పురస్కరించుకొని మహిళా టీచర్లను ఆ స్కూల్ డెరైక్టర్ సైనత్ హుస్సేన్ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సైనత్ హుస్సేన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న నిర్వహించి మహిళల్లో అమ్మ, ఆక్క, చెల్లి తోపాటు మహిళలను గౌరవించడం మనందరి బాధ్యతగా వ్యవహరించి సత్య మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారని, వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోందన్నారు. సాధారణ స్థితి నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధన, స్వాలంభనగా వుంటుందని తెలిపారు. భారత దేశ సంస్కృతుల్లో భాగమైన స్త్రీ నీ గౌరవించడం ఒక సంప్రదాయంగా వస్తోంది అని అన్నారు. రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి మహిళల రాజకీయ, సామాజికహక్కుల పై జాగృతి పెంచే విధంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా టీచర్లు ఎం. మౌనిక, ఎం. రామలక్ష్మి, ఎం. శిరీష, ఎం.డి. షకీల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై లావణ్య పోలీస్ మహిళా సిబ్బందికి ప్రత్యేక సన్మానం



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** మహిళా దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి (నందు పటేల్) ఆధ్వర్యంలో నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మహిళా ఎస్సై లావణ్య, మహిళా పోలీస్ సిబ్బందికి మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ,మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి , శాలువా పూలమాలతో ప్రత్యేక సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా లేనిది సృష్టిలేదు మహిళా అంటే ఒక ఆదిశక్తి అలాగే, ఆ రోజుల్లో మహిళలు ఇంటికి పరిమితం అయ్యేవారు కానీ ఈరోజు వాళ్ళు ఎంతో కష్టపడి ఉన్నంత స్థాయికి చేరుకొని ప్రభుత్వ ఉద్యోగులు అలాగే మహిళా అంటే ఏంటో నిరూపిస్తున్నారని ఈరోజు నసురుల్లాబాద్ మండల ఎస్సైగా లావణ్య, ఎంతో శ్రమించి ఎంతో కష్టంతో ఈ ఉద్యోగాన్ని సాధించారు వారికి ఈ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు , తెలిపారు, ఎస్సై తో పాటు మహిళా పోలీస్, సిబ్బందికి, ప్రత్యేక, శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్, అన్నం సత్యనారాయణ, నస్రుల్లాబాద్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగం, సీనియర్ నాయకులు సాయ గౌడ్, మాజీ సర్పంచ్ చంటి, పోలీస్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉద్యోగులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## పచ్చునూరులో ఎమ్మెల్యే దంపతులు బిజీ బీజీ



**చట్టం;** శంకరపట్నం : మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం స్వగ్రామం పచ్చునూరులో సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి బిజీబిజీగా గడిపారు. పచ్చునూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులతోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికి హారతులిచ్చారు. వివిధ పథకాల కింద కోటి 38 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సుడా చైర్మన్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజలు చేశారు. తొలుత యాదవ్ నగర్ లో నిర్మించిన సీసీ రోడ్డు కు సంబంధించి శిలాఫలాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీల్లో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనుకు, అలాగే సెంట్రల్ లైటింగ్ పనులకు భూమిపూజ చేశారు.

**కేక్ కట్ చేసిన డాక్టర్ అనూరాధ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పచ్చునూరు గ్రామంలోని మహిళా సంఘం భవన్ లో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ కేక్ కట్ చేసి మహిళలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు రొంటాల జమునా లక్ష్మారెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్రతోపాటు మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM